# శివార్చన

## శివస్తోత్రరత్నాలు



సంకలనం
'సమన్వయ సరస్వతి' సామవేదం షణ్ముఖ శర్మ

ఋషిపీఠం ప్రచురణలు

# శివార్చన

## శివస్తోత్ర రత్నాలు



ఋషిపీఠం ప్రచురణలు

# శివార్చన

## అనుక్రమణిక


| | |
|---|---|
| శ్రీ శివ ప్రదోష పూజ | -4 |
| శ్రీ శివాష్టోత్తర శతనామావళి | -12 |
| శ్రీ సంకటనాశన గణపతి స్తోత్రం | -15 |
| శ్రీ రుద్రనమక స్తోత్రం | -16 |
| శ్రీ శివ పంచాక్షర స్తోత్రం | -23 |
| శ్రీ శివాష్టకం | -24 |
| శ్రీ శివతాండవ స్తోత్రం | -25 |
| శ్రీ లింగాష్టకం | -28 |
| శ్రీ కాలభైరవాష్టకం | -29 |
| శ్రీ వేదసార శివ స్తోత్రం | -30 |
| శ్రీ ఉమామహేశ్వర స్తోత్రం | -32 |
| శ్రీ శంకర వందన స్తోత్రం | -33 |
| శ్రీ శివసహస్రనామ స్తోత్రం | -34 |
| దాక్షిణ్యాన్ని కురిపించే దక్షిణామూర్తి | -49 |
| శ్రీ దక్షిణామూర్తి స్తోత్రం | -54 |






# 'శివ' నామానికి శుభం, క్షేమం, మోక్షం, శాంతి, నిర్మలత్వం, ఆనందం అని అర్థాలు

**శి**వారాధన చేసేవారికి ఈ ప్రయోజనాలన్నీ సిద్ధిస్తాయి. నిరాకారము, సాకారము కూడా శివుడే. నిరాకార పరంజ్యోతికి సంకేతంగా శివలింగాన్ని అర్చిస్తాం. ఆ చంద్రశేఖరుడు తన పరతత్త్వాన్ని ప్రకటిస్తూ, భక్తులను అనుగ్రహించడానికి సాకారుడై అనేక రూపాలు ధరించాడు. దక్షిణామూర్తి, పంచముఖుడు, అర్ధనారీశ్వరుడు, ఆదికిరాతమూర్తి, పరివార మూర్తి, మృత్యుంజయమూర్తి, నటరాజు, అష్టమూర్తి, ఏకాదశరుద్రులు, పశుపతి ఇలా... ప్రతిరూపమూ, తత్త్వమూ దివ్యమే.

ఆ శివమహాదేవుని నిత్యం స్మరించుకోవలసిన దివ్యమంత్రాల వంటి నామాలను, అంశాలను భక్తజనుల సౌలభ్యం కోసం ఇలా అందజేయడం జరుగుతోంది. వీటిని నిత్యం మననం చేసి తరించండి. **– సామవేదం షణ్ముఖశర్మ**

**శివాయ గురవే నమః**
**శ్రీ విష్ణురూపాయ నమశ్శివాయ**
**నమశ్శివాయ సాంబాయ శాంతాయ పరమాత్మనే**
**గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్ నిధయే**
**సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః**



1. **శివాయ నమః**
2. **మహేశ్వరాయ నమః**
3. **రుద్రాయ నమః**
4. **విష్ణవే నమః**
5. **పితామహాయ నమః**
6. **సంసారవైద్యాయ నమః**
7. **సర్వజ్ఞాయ నమః**
8. **పరమాత్మనే నమః**

ఈ నామాలను నిత్యం స్మరించితే సదా శివానుగ్రహం లభిస్తుంది.

1. **ఆర్యాయై నమః**
2. **దుర్గాయై నమః**
3. **వేద గర్భాయై నమః**
4. **అంబికాయై నమః**
5. **భద్రాయై నమః**
6. **భద్రకాళ్యై నమః**
7. **క్షేమ్యాయై నమః**
8. **క్షేమంకర్యై నమః**

ఈ దుర్గా నామాలను నిరంతరం పఠిస్తే, దుర్గతులు తొలగుతాయి.



## సకలాభీష్ట సిద్ధికి శివప్రదోష పూజ

'**శివ**' నామానికి శుభం, క్షేమం, భద్రం, మంగళం, మోక్షం, శాంతి, నిర్మలత్వం (శుద్ధత) అని అర్థాలున్నాయి.

ఈ మంగళకర తత్త్వాల స్వరూపమే శివుడు. శివుని ఆరాధించినవారికి ఈ ఫలాలన్నీ సిద్ధిస్తాయి. అందుకే శివపూజ భారతీయ జీవన విధానంలో ప్రధాన భాగమయ్యింది. శివపూజ ఐశ్వర్యకారకం. "**ఈశ్వరుడివ్వాలి – ఇల్లు నిండాలి**" అని నానుడి ఉంది.

**యశ్శివోనామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా ।**
**తయోఃసంస్మరణాత్ పుంసాం సర్వతో జయ మంగళమ్ ॥**

ఆయన నామమూ రూపమూ శివమే. ఆయన పత్ని జగజ్జనని సర్వమంగళ. వారిరువురి స్మరణము అన్ని విధముల జయమును, మంగళమును ప్రసాదిస్తాయి. ఐహిక సుఖాలు, పారమార్థిక జ్ఞానము, మోక్షము ప్రసాదించగల సాంబశివుని బ్రహ్మ, విష్ణింద్రాది దేవతలు, వసిష్ఠ, వ్యాసాది మహర్షులు ఆరాధించి అభీష్ట సిద్ధులను పొందినట్లుగా వేదపురాణేతిహాసాలు వర్ణిస్తున్నాయి. మహాభారతంలో శ్రీకృష్ణార్జునులు, ఉపమన్యువు సాగించిన శివార్చన చక్కగా విశదీకరించారు వ్యాసదేవులు.



శివపూజ నిత్యపూజగానేకాక, ప్రత్యేక వ్రతాలుగా ఆచరించే పద్ధతులు చాలా ఉన్నాయి. గ్రహదోష నివారణకు, అభీష్టసిద్ధికి, చిత్తశుద్ధికీ, శాంతికీ శివపూజ శరణ్యం. నిత్యం శివపూజ జరిగే ఇంట లక్ష్మి సుస్థిరంగా ఉంటుంది.

మాసశివరాత్రి, మహాశివరాత్రి, సోమవారవ్రతం, ప్రదోషవ్రతం – వంటి శివ వ్రతాలు చాలా ఉన్నాయి. ఈ వ్రతాచరణం శీఘ్రంగా సత్ఫలితాలనిస్తుంది.

శివవ్రతాలలో మహిమాన్వితమైనది '**ప్రదోషవ్రతం**'. '**ప్రదోషం**' అనేది కాలవిశేషం.

సూర్యాస్తమయమయ్యాక మూడు గడియలు (ఒక గంటసేపు) ప్రదోష కాలం. '**ప్రదోషోరజనీముఖమ్**' – రాత్రికి ఆరంభ కాలమేప్రదోషం.

ఈ సమయంలో శివుని ఆరాధించినవారికి శ్రేయస్సు లభిస్తుంది.

**ఈ ప్రదోషం నాలుగు విధాలు :**

### 1. నిత్యప్రదోషం

ప్రతిరోజూ వచ్చే ప్రదోషాన్ని నిత్యప్రదోషం అంటారు. ప్రదోషవ్రతం రోజు రోజంతా ఉపవసించి



(యథాశక్తి), సాయంత్రం స్నానం చేసి, శివుని ఆరాధించి, ఆయనకు నివేదించిన భోజనాన్ని భుజించాలి. ఈ నక్తవ్రతం నిత్యం ఆచరించడం కుదరనిదే. కొందరు అత్యంత నిష్ఠాపరులు పగలు కేవలం అపక్వాహారం (వండని ఆహారం. పాలు, పళ్ళు, పప్పులు మొదలైనవి) స్వీకరించి, సాయంత్రం భక్తితో సాంబశివుని పూజించి నివేదించిన అన్నాన్ని స్వీకరిస్తారు. ఇలా కుదరనివారు కార్తీకమాసం, మాఘమాసం, శ్రావణమాసం లాంటి పవిత్ర మాసాలలో నెల్లాళ్లపాటు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు.

కొందరు సౌమ్యప్రదోషం, శనిప్రదోషం, గురుప్రదోషం లాంటివి చేస్తుంటారు. సౌమ్యప్రదోషం – అంటే సోమవారం పాటించే ప్రదోషవ్రతం. శనివారం ప్రదోషార్చనను శనిప్రదోషమంటారు. అలాగే గురువారం కూడా ప్రదోషార్చన చేసేవారున్నారు.

పదహారు (16) సోమవారాలు సౌమ్య ప్రదోషవ్రతం పాటించేవారికి సర్వాభీష్టసిద్ధి. శనివారం ఈ వ్రతం పాటిస్తే ఎటువంటి శనిదోషాలైనా తొలగుతాయి. అలాగే ఏ వారం ప్రదోషాన్ని పాటిస్తే ఆ వారానికి సంబంధించిన గ్రహదోషాలు తొలగుతాయి.

కాలకర్త అయిన మహేశ్వరుని అధీనంలో కాలశక్తులు, గ్రహశక్తులు, దేవతాశక్తులు సంచరిస్తాయి. అందుకే శివారాధన చేసేవారికి అన్నీ అనుకూలిస్తాయి. దేవదేవుడు, మహాదేవుడు – అనే ప్రసిద్ధి శివునకు వేదాలలోనే గోచరిస్తుంది.



## 2. పక్షప్రదోషం

ప్రతి నెలా పూర్ణిమ ముందు వచ్చే (శుక్లపక్ష త్రయోదశి) పక్షప్రదోషం. ఈ రోజు ప్రదోష వ్రతం ఆచరించడం చాలా ప్రసిద్ధి. ప్రదోషవేళ శివపూజ, శివసంకీర్తన, శివధ్యానం ఏదో ఒకటి చేయాలి.

## 3. మాసప్రదోషం

ప్రతి మాసం అమావాస్య ముందు వచ్చే త్రయోదశి (కృష్ణపక్ష త్రయోదశి) మాసప్రదోషం. ఇది కూడా శక్తివంతమైనది.

ప్రతి శివాలయంలో జనసందోహం చేత ఈ రెండు ప్రదోషాలలో పూజ జరిపించడం శ్రేష్ఠం. శివభజనలు, పూజలు, అభిషేకాలు – ఈ సమయంలో ఆలయాలలో జరిపించితే అలా జరిపించిన భక్తులకు, ఊరికీ కూడా క్షేమం.



తమిళనాడు, కర్ణాటక, కేరళలాంటి అనేక ప్రాంతాలలో ఈ శుద్ధ వైదికాచారం ఇప్పటికీ సాగుతోంది. చాలామంది వ్యక్తిగతంగా ఈ రెండు ప్రదోషాలనీ ఆచరిస్తారు. అంతేకాక, ప్రతి శివాలయంలో కూడా సందడిగా ప్రదోషార్చనతో కళకళ

లాడుతుంది. ఈ ఆచారం ఆంధ్రదేశంలో కూడా ప్రతి శివాలయంలో ఆచరించేలా ఆలయ నిర్వాహకులు, ఊరి ప్రజలు శ్రద్ధ తీసుకుంటే మంచిది.

ఈ రెండు ప్రదోషాలలో ఉపవాసం వంటివి చేయలేకపోయినా, ప్రదోషవేళ శివాలయానికి చేరి ఆరాధించడం, గుడికి వెళ్ళలేకపోతే ఇంట్లోనే శివస్తోత్రాలు చదువుకొనడం, అలా కూడా వీలుకాని పక్షంలో ఎక్కడుంటే అక్కడ **'శివా శివా'** అని స్మరించుకున్నా పుణ్యఫలాలు లభిస్తాయి.

నిత్యం ప్రదోష సమయంలో – కైలాస లోకంలో పరమశివుడు పార్వతీసహితుడై ఆనందతాండవం చేస్తాడని శాస్త్రాలు వర్ణిస్తున్నాయి.

ఆ కాలంలో దేవతలంతా శివుని సమక్షంలో ఉంటారు. అందుకే అప్పుడు చేసే శివార్చనవల్ల దేవతలంతా సంతోషిస్తారు.

నటరాజ నాట్యంలో దేవతలంతా పాత్రధారులే. విశ్వంలో నిరంతర చైతన్యమే నటరాజ విన్యాసం. అందులో వెలువడే శక్తులే దేవతలు. ఈ నటరాజతత్త్వం ప్రపంచ మేధావుల్ని సైతం అబ్బురపరచింది.

6 **కైలాసశైల భవనే త్రిజగజ్జనిత్రీం**
**గౌరీం నివేశ్యకనకాంచిత రత్నపీఠే ।**
**నృత్యం విధాతు మభివాంఛతి శూలపాణౌ**
**దేవాః ప్రదోషసమయేను భజంతి సర్వే ॥**

కైలాసగిరి భవనంలో జగజ్జనని గౌరిని అధ్యక్షురాలిగా స్వర్ణరత్న సింహాసనంపై అధిరోహింపచేసి, శివుడు నాట్యానికి ఉపక్రమిస్తాడు. ఆ నటేశ్వరుని దేవతలంతా ప్రదోషవేళ సేవించుకుంటారు.

**వాగ్దేవీ ధృతవల్లకీ శతమఖోవేణుం దధత్పద్మజ**
**స్తాలోన్నిద్రకరో రమాభగవతీ గేయ ప్రయోగాన్వితా ।**
**విష్ణుస్సాంద్ర మృదంగ వాదన పటుర్దేవాస్సమంతాత్ స్థితాః**
**సేవంతే తమనుప్రదోషసమయే దేవం మృడానీ పతిమ్ ॥**

సరస్వతి వీణ వాయిస్తున్నది. ఇంద్రుడు వేణువును పలికిస్తున్నాడు. బ్రహ్మతాళం వేస్తున్నాడు. శ్రీలక్ష్మి గానం చేస్తున్నది. శ్రీమహావిష్ణువు పరవశంగా మృదంగం మ్రోగిస్తున్నాడు. వీటి సహకారంతో నర్తిస్తున్న పార్వతీపతిని దేవగంధర్వ మహర్షి సిద్ధులందరూ ప్రదోషవేళ కొలుచుకుంటున్నారు.



ఇక్కడ గ్రహించవలసిన రహస్యం – విశ్వచలనంలో సర్వదేవతలూ కలసి ఉన్నారు. ఆ దేవతల (విశ్వశక్తుల) చలనానికి ఆధారమైన పరమతత్త్వమే శివం. ప్రదోషవ్రతం అన్ని శుభఫలాలను ప్రసాదిస్తుంది. ప్రత్యేకించి అన్ని దారిద్ర్యాలను తొలగిస్తుంది. సర్వసంపత్తులను అనుగ్రహిస్తుంది.

## 4. మహాప్రదోషం

ఇది ప్రతి ఏడాది మాఘ మాసంలో శివరాత్రినాడు నిర్వహిస్తారు. శివరాత్రి వ్రతమే మహాప్రదోషం.

ప్రదోషవేళ –అది నిత్యమైనా, పక్షమైనా, మాసమైనా –ప్రతివారూ శివుని ఆరాధించాలి. ఉపవాసాదులు చేయలేకపోయినా, శివాలయానికి వెళ్లడమో, శివస్తోత్రాలను పఠించడమో, శివధ్యానం చేయడమో ఉత్తమం.

అయితే – నిష్ఠగా ఈ వ్రతాన్ని పాటించేవారు బ్రాహ్మీముహూర్తాన నిద్రలేచి గణపతిని, కుమారస్వామిని, సాంబశివుని, లక్ష్మీనారాయణులను, వాణీబ్రహ్మలను స్మరించుకొని "ఈరోజు ప్రదోషవ్రతం చేయాలని సంకల్పించుకున్నాను. నిర్విఘ్నంగా పరిపూర్తి చేసేటట్లు అనుగ్రహించమ"ని ప్రార్థించాలి. నిత్యకృత్యాలు చేసి, యథాశక్తి శివుని పూజించి శివస్మరణతో రోజంతా ఉపవసించి (కఠినోపవాసం చేయలేనివారు, యథాశక్తి అపక్వ ఆహారాన్ని అత్యంత మితంగా తీసుకోవాలి) సూర్యాస్తమయ సమయంలో శివార్చనకు ఉపక్రమించాలి.



### నియమాలు - ఏర్పాట్లు :

1. బంగారు, వెండి, ఇత్తడి వంటి లోహాలతో అంగుష్ఠ ప్రమాణంలో (బొటన వేలంత) శివలింగాన్ని అర్చనకు ఏర్పాటు చేసుకోవాలి. లేదా – పరివార సహితమైన శివుని పటాన్ని పూజకు సిద్ధం చేసుకోవాలి. వృషభంపై ఆసీనులైన ఉమామహేశ్వరుల ప్రతిమ (ఇరువంకల గణేశ, స్కందులతో శ్రేష్ఠం.)
2. పువ్వులు, పళ్లు, కొబ్బరికాయలు, పంచామృతాలు, ఫలరసాలు, గంగాజలం, గంధం, దీప, ధూప, నైవేద్యాలు సిద్ధం చేసుకోవాలి.
3. శివనామాలను స్మరిస్తూ భస్మరేఖలను నుదుటిపై, కంఠాన, వక్షస్థలాన, భుజాలపై, చేతులపై, ఉదరంపై ధరించాలి. రుద్రాక్షమాలికలు ధారణ చేయాలి.
4. శివారాధకులు శివకేశవులపై భేదదృష్టిని చూపరాదు. భేదదృష్టి ఉన్నవారు శివారాధనకు గానీ, విష్ణుపూజకుగానీ పనికిరారు.



**5.** మారేడు దళాలు, తులసీదళాలు, తుమ్మి, ఉమ్మెత్త, తెల్లజిల్లేడు పువ్వులు శివ ప్రీతికరాలు.

**6.** అభిషేకానికి కొబ్బరి నీరు, పంచామృతాలు, (ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె, నీరు / చక్కెర), ఫలరసాలు, చెరకురసం, విభూది, చందనజలం, బిల్వాలు, పువ్వులు కలిపిన నీరు వాడాలి. **– సామవేదం షణ్ముఖశర్మ**

## పూజా విధానమ్

ఆచమ్య – (కేశవాది నామాలతో ఆచమనం చేయాలి). ప్రాణాయామం ఆచరించాలి.

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణమ్ చతుర్భుజమ్ ।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥**
**వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ ।**
**అవిఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥**



శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోః దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య... ప్రదేశే గంగాకావేర్యోః మధ్యదేశే సమస్తదేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన .... నామ సంవత్సరే... అయనే.... ఋతౌ .... మాసే.... పక్షే.... శుభతిథౌ... వారే శుభనక్షత్రే శుభయోగ శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ శ్రీమాన్.... గోత్రః ... నామధేయః.... శ్రీమతః.... గోత్రస్య .... నామధేయస్య ధర్మపత్నీ సమేతస్య సాంబసదాశివప్రీత్యర్థం అస్మాకం సహ కుటుంబానాం క్షేమస్థైర్య ధైర్య విజయ ఆయురారోగ్యాభి వృద్ధ్యర్థం సమస్త సన్మంగళా వాప్త్యర్థం కల్పోక్త ప్రకారేణ ప్రదోష పూజాం కరిష్యే. అప ఉపస్పృశ్య.... (నీటిని ముట్టుకోవాలి).

**గణేశస్మరణ :**

**గజాననం భూతగణాదిసేవితం కపిత్థజంబూఫలచారు భక్షణమ్ ।**
**ఉమాసుతం శోకవినాశకారకం నమామి విఘ్నేశ్వర పాదపంకజమ్ ॥**

**కుమారస్మరణ :**

**ఉమా కోమలహస్తాబ్జ సంభావితలలాటికమ్ ।**
**హిరణ్యకుండలం వందే కుమారం పుష్కరస్రజమ్॥**



లక్ష్మీనారాయణస్మరణ :

యజ్ఞేశ అచ్యుతగోవిన్ద మాధవ అనన్త కేశవ ।
కృష్ణ విష్ణోహృషీకేశ వాసుదేవ నమోస్తుతే ॥
సిద్ధలక్ష్మీః మోక్షలక్ష్మీః జయలక్ష్మీః సరస్వతీ
శ్రీర్లక్ష్మీర్వరలక్ష్మీశ్చ ప్రసన్నామమ సర్వదా॥

నందిస్తుతి :

నందికేశ మహాభాగ శివధ్యాన పరాయణ ।
మహాదేవస్య పూజార్థం అనుజ్ఞాం దాతుమర్హసి ॥

వీరభద్రస్మరణ :

వీరభద్ర నమస్తేస్తు శివాజ్ఞాను ప్రవర్తక ।
దక్షాధ్వర ధ్వంసకాయ భద్రరూపాయతే నమః
శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః
శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః
శ్రీవాణీ హిరణ్యగర్భాభ్యాం నమః
శచీపురన్దరాభ్యాం నమః
అరున్ధతీ వసిష్ఠాభ్యాం నమః
శ్రీ సీతారామాభ్యాం నమః
సర్వేభ్యో మహాజనేభ్యో నమః

✦✦✦

ధ్యాయామి శంకరం శంభుం నీలగ్రీవం త్రిలోచనమ్ ।
గంగాధరముమాకాన్తం నిత్యకల్యాణరూపిణమ్ ॥
గోక్షీర ధవళాకారం చన్ద్రబింబ సమాననమ్ ।
భస్మభూషిత సర్వాంగం రుద్రాక్షాభరణాన్వితమ్ ॥
..సాంబ సదాశివాయ నమః । ధ్యాయామి.
ఆవాహయామి దేవేశమాదిమధ్యాంత వర్జితమ్ ।
ఆధారం సర్వలోకానాం ఆశ్రితార్తి వినాశనమ్ ॥
..సాంబ సదాశివాయ నమః । ఆవాహయామి.
ఆసనం గృహ్యతామీశ నిర్మలం స్వర్ణనిర్మితమ్ ।
ఆధారం సర్వజగతా మంధకాసుర సూదన ॥
..సాంబ సదాశివాయ నమః । ఆసనం సమర్పయామి.





**పాద్యం గృహాణ భగవాన్ పావనం పరమేశ్వర ।**
**పార్వతీ హృదయానంద! పాపం సర్వం వ్యపోహయ ॥**
..సాంబ సదాశివాయ నమః । పాద్యం సమర్పయామి.
**అర్ఘ్యం గృహాణ గిరిశ గంధపుష్పాక్షతైర్యుతమ్ ।**
**అఘమజ్ఞానమఖిలం నీలకంఠ నివారయ ॥**
..సాంబసదాశివాయ నమః । అర్ఘ్యం సమర్పయామి.
**గృహాణాచమనార్థాయ గంగాది సరిదాహృతమ్ ।**
**విమలం జలమీశాన వ్యాధీన్మే వినివారయ ॥**
..సాంబసదాశివాయ నమః । ఆచమనీయం సమర్పయామి.
**పంచామృతం గృహాణేదం పన్నగేశ్వరభూషణ ।**
**పంచవక్త్ర నమస్తుభ్యం పంచపాపాని నాశయ ॥**
..సాంబసదాశివాయ నమః । పంచామృతం సమర్పయామి.
**గంగాక్లిన్న జటాభార సోమ సోమార్ధశేఖర ।**
**సహ్యజాది సరిత్తోయైః స్నానంకురు సదాశివ ॥**
..సాంబసదాశివాయ నమః । స్నానం సమర్పయామి.



ఇప్పుడు శివుని అభిషేకించాలి. అభిషేకించేటప్పుడు '**శివాయనమః**' అనే నామాన్ని స్మరిస్తూంటే చాలు. ఆ నామంతో పాటు '**ఈశాన తే తత్పురుష నమోఘోరాయ తే సదా। వామదేవ నమస్తుభ్యం సద్యోజాతాయవై నమః॥**" అనే శ్లోకాన్నీ,

"**నమశ్శంకరాయ నమశ్శంభవే నమశ్శివాయ నమోభగవతే రుద్రాయ**" "**నమశ్శివాయ సాంబాయ శాంతాయ పరమాత్మనే**" అనే వాక్యాలను పఠించాలి.

శివలింగం లేనప్పుడు, జలాల్లో బిల్వదళాన్ని ముంచి, ఆ దళంతో అభిషేకాన్ని భావన చేస్తూ శివుని పటంపై నీళ్లు జల్లుతూ స్నానసేవను చేయవచ్చు.)

**గజ చర్మ ధరానన్త గరళాంకిత కంధర ।**
**దుకూలం గృహ్యతాం దేవదుర్గతిం మే నివారయ ॥**
..సాంబసదాశివాయ నమః । వస్త్రం సమర్పయామి.
**ఉపవీతం గృహణేశ పవిత్రం పరమం శుభం ।**
**ఉమాకాన్త నమస్తుభ్య ముత్తమం దేహి మే ఫలమ్॥**
..సాంబసదాశివాయ నమః ।
ఉపవీతం సమర్పయామి.
**కుండలాంగద ముఖ్యాని కుండలీశ్వర భూషణ ।**



**భూషణాని గృహాణేశ భూతి భూషిత విగ్రహ ॥**

..సాంబసదాశివాయ నమః । ఆభరణాని సమర్పయామి.

**గంధం కుంకుమ సంయుక్తం మృగనాభిసమన్వితమ్ ।**

**మహాదేవ గృహాణేశ మహాపాపవినాశన ॥**

..సాంబసదాశివాయ నమః । గంధం సమర్పయామి.

**అక్షతా నక్షత విభో నక్షత్రేశ విభూషణ ।**

**శుద్ధ స్ఫటిక సంకాశ స్వామిన్ స్వీకురు శంకర ॥**

..సాంబసదాశివాయ నమః । అక్షతాన్ సమర్పయామి.

**మల్లికాకుందమందార కమలాదీని శంకర ।**

**పుష్పాణి బిల్వపత్రాణి గృహాణ కరుణానిధే ॥**

..సాంబసదాశివాయ నమః । పుష్పాణి సమర్పయామి.

## అథాంగపూజ

పరమాయనమః పాదౌ పూజయామి, గుణాతీతాయనమః గుల్ఫౌ పూజయామి, జన్మహీనాయనమః జానునీ పూజయామి, జగత్త్రినేనమః జంఘే పూజయామి, ఉమాపతయేనమః ఊరూ పూజయామి, గిరీశాయనమః గుహ్యం పూజయామి, కరుణాకరాయనమః కటిం పూజయామి, నానారూపాయనమః నాభిం పూజయామి, ఉత్తమాయనమః ఉదరం పూజయామి, వామదేవాయనమః వక్షః పూజయామి, బహురూపాయనమః బాహూన్ పూజయామి, హరాయనమః హస్తౌ పూజయామి, నీలకంఠాయనమః కంఠం పూజయామి, పంచముఖాయనమః ముఖం పూజయామి, త్రినేత్రాయనమః నేత్రాణి పూజయామి, ఫాలనేత్రాయనమః ఫాలం పూజయామి, శ్రుతిగమ్యాయనమః శ్రోత్రే పూజయామి, కపర్దినేనమః కపర్దం పూజయామి, శివాయనమః శిరః పూజయామి, సర్వేశ్వరాయనమః సర్వాణ్యంగాని పూజయామి ॥

..సాంబ సదాశివాయనమః। అథాంగ పూజాం సమర్పయామి.





# శివాష్టోత్తర శతనామాలతో పూజ



శివాయనమః
మహేశ్వరాయనమః
శంభవేనమః
పినాకినేనమః
శశిశేఖరాయనమః
వామదేవాయనమః
విరూపాక్షాయనమః
కపర్దినేనమః
నీలలోహితాయనమః
శంకరాయనమః
శూలపాణయేనమః
ఖట్వాంగినేనమః
కామారయేనమః
వృషభారూఢాయనమః
శాశ్వతాయనమః
ఖండపరశవేనమః
అజాయనమః
పాశవిమోచనాయనమః
మృడాయనమః
పశుపతయేనమః
దేవాయనమః
మృత్యుంజయాయనమః
హవిషేనమః
అవ్యయాయనమః
జగద్వ్యాపినేనమః
సోమాయనమః
పూషదంతభిదేనమః
వ్యోమకేశాయనమః
విష్ణువల్లభాయనమః
శిపివిష్టాయనమః
అంబికానాథాయనమః
శ్రీకంఠాయనమః
భక్తవత్సలాయనమః
భవాయనమః
శర్వాయనమః
త్రిలోకేశాయనమః
శితికంఠాయనమః
శివాప్రియాయనమః
ఉగ్రాయనమః
కపాలినేనమః
వృషాంకాయనమః
భస్మోద్ధూళితవిగ్రహాయనమః
సామప్రియాయనమః
స్వరమయాయనమః
త్రయీమూర్తయేనమః
అనీశ్వరాయనమః
సర్వజ్ఞాయనమః
పరమాత్మనేనమః
సోమసూర్యాగ్నిలోచనాయనమః
మహాదేవాయనమః
సూక్ష్మతనవేనమః
యజ్ఞమయాయనమః
హరయేనమః
జగద్గురవేనమః
పంచవక్త్రాయనమః
అవ్యగ్రాయనమః
గంగాధరాయనమః
లలాటాక్షాయనమః
కాలకాలాయనమః
కృపానిధయేనమః
భీమాయనమః
పరశుహస్తాయనమః
మృగపాణయేనమః
జటాధరాయనమః
కైలాసవాసినేనమః
కవచినేనమః
కఠోరాయనమః
త్రిపురాంతకాయనమః
అంధకాసురసూదనాయనమః
భర్గాయనమః
గిరిధన్వనేనమః
గిరిప్రియాయనమః
కృత్తివాససేనమః
పురారాతయేనమః
భగవతేనమః
ప్రమథాధిపాయనమః



| | | |
|---|---|---|
| సదాశివాయనమః | మహాసేనజనకాయనమః | దక్షధ్వరహరాయనమః |
| విశ్వేశ్వరాయనమః | చారువిక్రమాయనమః | హరాయనమః |
| వీరభద్రాయనమః | రుద్రాయనమః | భగనేత్రభిదేనమః |
| గణనాథాయనమః | భూతపతయేనమః | అవ్యక్తాయనమః |
| ప్రజాపతయేనమః | స్థాణవేనమః | సహస్రాక్షాయనమః |
| హిరణ్యరేతసేనమః | అహిర్బుధ్న్యాయనమః | సహస్రపదేనమః |
| దుర్ధర్షాయనమః | దిగంబరాయనమః | అపవర్గప్రదాయనమః |
| గిరీశాయనమః | అష్టమూర్తయేనమః | అనంతాయనమః |
| గిరిశాయనమః | అనేకాత్మనేనమః | తారకాయనమః |
| అనఘాయనమః | సాత్త్వికాయనమః | పరమేశ్వరాయనమః |
| భుజంగభూషణాయనమః | శుద్ధవిగ్రహాయనమః | |

.. సాంబసదాశివాయనమః అష్టోత్తర శతనామపూజాం సమర్పయామి.

(ఇక్కడ బిల్వాష్టకంతో ఒక్కొక్క శ్లోకానికి **'శివాయనమః'** అంటూ బిల్వాన్ని సమర్పించాలి.)



**శర్వాయ క్షితిమూర్తయే నమః**
**భవాయ జలమూర్తయే నమః**
**రుద్రాయ అగ్నిమూర్తయే నమః**
**ఉగ్రాయ వాయుమూర్తయే నమః**
**భీమాయ ఆకాశమూర్తయే నమః**
**పశుపతయే యజమానమూర్తయే నమః**
**మహాదేవాయ సోమమూర్తయే నమః**
**ఈశానాయ సూర్యమూర్తయే నమః ॥**

**దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం ।**
**ఆఘ్రేయ స్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్ ॥**

..సాంబ సదాశివాయ నమః । ధూపమాఘ్రాపయామి.

**సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాయోజితం మయా ।**
**గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరాపహమ్ ॥**

.. సాంబసదాశివాయ నమః । దీపం దర్శయామి.



**అన్నం చతుర్విధం సూప ఫలభక్ష్య సమన్వితం ।**
**దధి మధ్వాజ్య సంయుక్తం నైవేద్యం ప్రతిగృహ్యతామ్ ॥**
.. సాంబసదాశివాయ నమః । అమృత మహా నైవేద్యం సమర్పయామి.
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి. ఆచమనీయం సమర్పయామి.
**పూగీ ఫలసమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం ।**
**కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥**
.. సాంబసదాశివాయ నమః। కర్పూర తాంబూలం సమర్పయామి.
**చంద్రాదిత్యౌచ ధరణీచ విద్యుదగ్నిత్వమేవచ ।**
**త్వమేవ సర్వజ్యోతీంషి భజ నీరాజనం ప్రభో ॥**
.. సాంబ సదాశివాయ నమః। ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి.
**మందార నీలోత్పల కుందజాతీ**
**పున్నాగమల్లీ కరవీర పంకజైః**
**పుష్పాంజలిం బిల్వదలైస్తు దేవ**
**సాంబ! త్వదంఘ్రౌ వినివేశయామి**



.. సాంబ సదాశివాయ నమః । మంత్ర పుష్పాంజలిం సమర్పయామి.
**యానికానిచ పాపాని జన్మాంతర కృతాని చ ।**
**తాని తాని వినశ్యంతి ప్రదక్షిణం పదే పదే ॥**
.. సాంబ సదాశివాయ నమః । ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.
**మహాదేవ నమస్తేస్తు మన్మథారే నమోస్తుతే ।**
**అమృతేశ నమస్తుభ్యం ఆశ్రితార్థ ప్రదాయినే ॥**
.. సాంబసదాశివాయ నమః । నమస్కారాన్ సమర్పయామి.
**త్రాహిమాం దేవదేవేశ తరుణేన్దు శిఖామణే ।**
**ఈప్సితం దేహి మే దేవ దయారాశే నమోస్తుతే ॥**
.. సాంబ సదాశివాయ నమః । ఛత్రచామర నృత్తగీత
వాద్యాది సమస్త రాజోపచారాన్ సమర్పయామి ॥
పూజాంతే శ్రీరర్ఘ్య ప్రదానం కరిష్యే-
**నమః శివాయ సాంబాయ సర్వపాపహరాయ చ ।**
**శివదేవ మయాదత్తమిదమర్ఘ్యం గృహాణ భో ॥**
.. సాంబసదాశివాయ నమః ।
ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యమ్॥



**మయాకృతాన్యశేషాని పాపాని సుదశంకర ।**
**మహాదేవ! మయాదత్తం గృహాణార్ఘ్యం మయాశివ ॥**
.. సాంబ సదాశివాయ నమః। ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యమ్ ॥
**వ్యోమకేశ నమస్తుభ్యం సోమాత్మన్ వ్యోమరూపిణే ।**
**నక్షత్ర మాలినే దేవ గృహణార్ఘ్యమిదం ప్రభో ॥**
.. సాంబ సదాశివాయ నమః । ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యమ్ ॥
**అంబికాయై నమస్తుభ్యం నమస్తే దేవి పార్వతి ।**
**గృహాణార్ఘ్యం మయాదత్తం సుప్రీతావరదాభవ ॥**
.. అంబికాయై నమః । ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యమ్ ॥
**సుబ్రహ్మణ్య మహాభాగ కార్తికేయ సురోత్తమ ।**
**గృహాణార్ఘ్యమిదం దత్తం సుప్రీతో వరదోభవ ॥**
.. సుబ్రహ్మణ్యాయ నమః । ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యమ్ ॥
**నందికేశ మహాభాగ శివధ్యాన పరాయణ ।**
**గృహణార్ఘ్యమిదం దత్తం నందికేశ నమోస్తుతే ॥**
.. నందికేశాయ నమః । ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యం ఇదమర్ఘ్యమ్ ॥
చండికేశాయ నమః । ఇదమర్ఘ్య మిదమర్ఘ్య మిదమర్ఘ్యమ్ ॥
అనయా పూజయా అర్ఘ్య ప్రదానేన చ సపరివారః సాంబశివః ప్రీయతామ్ ॥
**కరచరణకృతం వా కర్మవాక్కాయజం వా**
**శ్రవణ నయనజం వా మానసం వా పరాధమ్ ।**
**విహితమవిహితం వా సర్వమేతత్ క్షమస్వ**
**శివశివ కరుణాబ్ధే శ్రీ మహాదేవ శంభో! ॥**



## సంకట నాశన గణపతిస్తోత్రమ్

**నారద ఉవాచ :**
**ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకమ్**
**భక్తావాసం స్మరేన్నిత్యమాయుష్కామార్థసిద్ధయే 1**
**ప్రథమం వక్రతుండం చ ఏకదంతం ద్వితీయకం**
**తృతీయం కృష్ణపింగాక్షం గజవక్త్రం చతుర్థకమ్ 2**
**లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ**
**సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టకమ్ 3**



**నవమం బాలచంద్రం చ దశమం తు వినాయకమ్**
**ఏకాదశం గణపతిం ద్వాదశంతు గజాననమ్ 4**

**ద్వాదశైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః**
**న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరం పరమ్ 5**

**విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనమ్**
**పుత్రార్థీ లభతే పుత్రా న్మోక్షార్థీ లభతే గతిమ్ 6**

**జపేద్గణపతిస్తోత్రం షడ్భి ర్మాసైః ఫలం లభేత్**
**సంవత్సరేన సిద్ధిం చ లభతే నాత్ర సంశయః 7**

**అష్టానాం బ్రాహ్మణానాం చ లిఖిత్వా య స్సమర్పయేత్**
**తస్య విద్యా భవేత్సర్వా గణేశస్య ప్రసాదతః 8**

ఇతి శ్రీ నారదపురాణే సంకటనాశనం నామ
గణేశద్వాదశనామస్తోత్రం సంపూర్ణమ్.

## శ్రీ రుద్రనమక స్తోత్రమ్



శివానుగ్రహ సిద్ధికోసం రుద్రనమక మంత్రాలను వినియోగించడం సంప్రదాయం. అభిషేకానికీ, జపానికీ, అర్చనకీ ఈ దివ్య మంత్రాలను ఉపయోగించి ఇష్టసిద్ధి, అనిష్ట పరిహారం పొందుతారని శాస్త్రోక్తి. ఎందరికో అనుభవం కూడా.

అంతేకాక - ఆత్మవిద్యకి సంబంధించిన ఉపనిషత్ భాగంగా '**రుద్రోపనిషత్**' పేరున దీనిని వ్యవహరిస్తారు. ఇది కైవల్యప్రాప్తి హేతువని యాజ్ఞవల్క్యాది మహర్షులు వేదభాగాలలో వివరించారు.

ఆగమాలు, పురాణేతిహాసాలు ప్రత్యేకించి దీని ప్రశస్తిని పేర్కొన్నాయి.

అయితే వేదభాగమై, అపౌరుషేయమైన ఈ రుద్ర పఠనానికీ, పారాయణకీ నియమాలు, నిబంధనలు ఉన్నాయి. స్వరం రానివారు, నియమపాలన కుదరని వారు తదితరులు దీనిని పారాయణ చేయడం కూడదని శాస్త్ర నియమం.

కానీ ఈ రుద్రమంత్రాలవల్ల లభించే సిద్ధి, కైవల్యం వంటి అద్భుతఫలాలను అందరికీ అందజేయాలని సంకల్పించుకున్న ఋషులు ఆ రుద్రనమకాన్ని శ్లోకరూపంగా మలచి పురాణేతిహాసాల ద్వారా, తంత్రశాస్త్ర గ్రంథాల ద్వారా అందజేశారు.



మంత్రాలను శ్లోకంగా మలచాలంటే ఋష్యత్వం కలిగిన వారికే సాధ్యం. అందుకే వేదాలను వ్యాసం చేసి ప్రసాదించిన భగవాన్ వేదవ్యాసులవారు మహాభారతం, సూతసంహిత, శివరహస్యం – వంటి గ్రంథాలద్వారా వివిధ విధాలుగా '**శతరుద్రీయ**' శ్లోకాలను అందజేశారు.

విష్ణుసహస్ర, శివసహస్ర, లలితాసహస్రనామ స్తోత్రాలవలె ఈ నమక స్తోత్రాన్ని – స్నానాది శుచి నియమాలు పాటిస్తూ పారాయణ చేస్తే చాలు పరిపూర్ణ ఫలం లభిస్తుంది.

అందులో సందేహం లేదు.

దీనిని పారాయణ స్తోత్రంగా పఠించవచ్చు. అభిషేకానికి వినియోగించుకోవచ్చు, స్వరనియమం లేదు. ఉచ్చారణలో జాగ్రత్త వహించాలి.

శ్రద్ధా విశ్వాసాలున్న ఆస్తికులందరూ దీని పఠనానికి అర్హులే.

పైగా – ఇది సాక్షాత్తు డుంఠి వినాయకుడు శ్రీకాశీవిశ్వనాథుని దర్శించి చేసిన స్తోత్రంగా శివరహస్యం పేర్కొన్నది.

ఇంతటి మహిమాన్వితమైన స్తోత్రాన్ని సర్వజన సౌలభ్యం కోసం ప్రచురిస్తున్నాం.

సర్వం శివార్పణమ్



**ధ్యానమ్**

**ఆపాతాళ నభస్థ్సలాంత భువన బ్రహ్మాండ మావిస్ఫుర**
**జ్జ్యోతిఃస్ఫాటికలింగ మౌళివిలసత్ పూర్ణేందు వాంతామృతైః**
**అస్తోకాప్లుత మేక మీశ మనిశం రుద్రానువాకాన్ జపన్**
**ధ్యాయే దీప్సిత సిద్ధయే ధ్రువ పదం విప్రోఽభిషించేచ్ఛివమ్**

**బ్రహ్మాండ వ్యాప్తదేహా భసిత హిమరుచా భాసమానా భుజంగైః**
**కంఠే కాలాః కపర్దా కలితశశికలా శ్చండ కోదండ హస్తాః**
**త్ర్యక్షా రుద్రాక్షమాలా స్సులలితవపుష శ్శాంభవామూర్తిభేదా**
**రుద్రాశ్శ్రీరుద్రసూక్త ప్రకటిత విభవా నః ప్రయచ్ఛంతు సౌఖ్యమ్**

**ఇత్యుక్త్వా సత్వరం సాంబం స్మృత్వా శంకరపాదుకే**
**ధ్యాత్వా యయౌ గణాధీశః శివసన్నిధి మాదరాత్**
**తతః ప్రణమ్య బహుధా కృతాంజలిపుటః ప్రభుః**
**శంభుం స్తోతుం మతిం చక్రే సర్వాభీష్ట ప్రదాయకమ్**

*గణేశ ఉవాచ*

**1.** **నమస్తే దేవదేవాయ నమస్తే రుద్ర మన్యవే**
**నమస్తే చన్ద్రచూడాయా ప్యుతోత ఇషవే నమః**



2. నమస్తే పార్వతీకాన్తా యైకరూపాయ ధన్వనే
నమస్తే భగవన్ శమ్భో బాహుభ్యాముత తే నమః

3. ఇషుః శివతమా యా తే తయా మృడయ రుద్రమామ్
శివం ధనుర్యద్బభూవ తేనాపి మృడయాఽధునా

4. శరవ్యా యా శివతమా తయాపి మృడయ ప్రభో
యా తే రుద్ర శివా నిత్యం సర్వమఙ్గలసాధనమ్

5. తయాఽభిచాకశీహి త్వం తనువా మా ముమాపతే
ఘోరయా తనువాచాపి రుద్రాఽద్యాఽపాపకాశినీ

6. యా తయా మృడయ స్వామిన్ సదా శన్తమయా ప్రభో
గిరిశన్త మహారుద్ర హస్తే యా మిషు మస్తవే

7. బిభర్షి తాం గిరిత్రాద్య శివాం కురు శివాపతే
శివేన వచసా రుద్ర నిత్యం వాచా వదామసి

8. త్వద్భక్తి పరిపూతాఙ్గం మాహింసీః పురుషం జగత్
యచ్చ శర్వ జగత్సర్వ మయక్ష్మం సుమనా అసత్



9. యథా తథాఽవమాం రుద్ర తదన్యథాపి మే ప్రభో
రుద్ర త్వం ప్రథమో దైవ్యోభిషక్ పాపవినాశకః

10. అధివక్తా ధ్యవోచ న్మాం భావలిఙ్గార్చకం ముదా
అహీన్ సర్వాన్ యాతుధాన్యః సర్వా అప్యద్య జమ్భయన్

11. అసౌ తామ్రోరుణో బభ్రుః నీలగ్రీవ స్సుమఙ్గలః
విలోహితో స్త్వయం శమ్భో త్వదధిష్ఠాన ఏవహి

12. నమో నమస్తే భగవన్ నీలగ్రీవాయ మీఢుషే
సహస్రాక్షాయ శుద్ధాయ సచ్చిదానందమూర్తయే

13. ఉభయో రార్త్నియోర్జ్యా యా ధన్వన స్తాం ప్రముఞ్చతామ్
సంప్రాప్య ధను రన్యేషాం భయాయ ప్రభవిష్యతి

14. అస్మద్భయవినాశార్థ మధునాఽభయద ప్రభో
యాశ్చ తేహస్త ఇషవః పరాతా భగవో వప

15. అవతత్య ధను శ్చ త్వం సహస్రాక్ష శతేషుధే
ముఖా నిశీర్య శల్యానాం శివోనః సుమనా
భవ



16. విజ్యం ధనురిదం భూయాత్ విశల్యో బాణవానపి
అనేశ న్నిషవ శ్చాపి హ్యాభురస్తు నిషజ్గధిః
17. కపర్దినో మహేశస్య యది నాభు ర్నిషజ్గధిః
ఇషవో పి సమర్థా శ్చేత్ సామర్థ్యేతు భయం భవేత్
18. యాతే హేతి ర్ధను ర్హస్తే మీఢుష్టమ బభూవ యా
తయాఽస్మాన్ విశ్వత స్తేన పాలయ త్వ మయక్ష్మయా
19. అనాతతాయాయుధాయ నమస్తే ధృష్ణవే నమః
బాహుభ్యాం ధన్వనే శమ్భో నమో భూయో నమో నమః
20. పరితే ధన్వనో హేతిః విశ్వతోఽస్మాన్ వృణక్తు నః
ఇషుధిస్తవ యా తావదస్మదారే నిధేహి తమ్
21. హిరణ్యబాహవే తుభ్యం సేనాన్యే తే నమో నమః
దిశాంచ పతయే తుభ్యం పశూనాం పతయే నమః
22. త్విషీమతే నమస్తుభ్యం నమ స్సస్పింజరాయతే
నమః పథీనాం పతయే బభ్లుశాయ నమోనమః
23. నమో వివ్యాధినేన్నానాం పతయే ప్రభవే నమః
నమస్తే హరికేశాయ రుద్రాయా స్తూపవీతినే
24. పుష్టానాం పతయే తుభ్యం జగతాం పతయే నమః
సంసారహేతి రూపాయ రుద్రాయాఽ ప్యాతతాయినే
25. క్షేత్రాణాం పతయే తుభ్యం సూతాయ సుకృతాత్మనే
అహన్త్యాయ నమస్తుభ్యం వనానాం పతయే నమః
26. రోహితాయ స్థపతయే మన్త్రిణే వాణిజాయ చ
కక్షాణాం పతయే తుభ్యం నమస్తుభ్యం భువన్తయే
27. తద్వారివస్కృతాయాస్తు మహాదేవాయ తే నమః
ఓషధీనాం చ పతయే నమస్తుభ్యం మహాత్మనే
28. ఉచ్చైర్ఘోషాయ ధీరాయ ధీరాన్ క్రన్దయతే నమః
29. పత్తీనాం పతయే తుభ్యం కృత్స్నవీతాయ తే నమః
ధావతే ధవలాయాపి సత్త్వానాం పతయే నమః
30. ఆవ్యాధినీనాం పతయే కకుభాయ నిషఙ్గిణే
స్తేనానాం పతయే తుభ్యం దివ్యేషుధిమతే నమః



31. తస్కరాణాం చ పతయే వఞ్చతే పరివఞ్చతే
స్తాయూనాం పతయే తుభ్యం నమస్తేస్తు నిచేరవే
32. నమః పరిచరాయాపి మహారుద్రాయతే నమః
అరణ్యానాం చ పతయే ముష్ణతాం పతయే నమః
33. ఉష్ణీషిణే నమస్తుభ్యం నమో గిరిచరాయతే
కులుఞ్చానాం చ పతయే నమస్తుభ్యం భవాయ చ
34. నమో రుద్రాయ శర్వాయ తుభ్యం పశుపతే నమః
నమ ఉగ్రాయ భీమాయ నమ శ్చాగ్రేవధాయచ
35. నమో దూరేవధాయాపి నమో హంత్రే నమోనమః
హనీయసే నమస్తుభ్యం నీలగ్రీవాయతే నమః
36. నమస్తే శితికంఠాయ నమస్తేస్తు కపర్దినే
నమస్తే వ్యుప్తకేశాయ సహస్రాక్షాయ మీఢుషే
37. గిరిశాయ నమస్తేస్తు శిపివిష్టాయ తే నమః
నమస్తే శంభవే తుభ్యం మయోభవ నమోస్తుతే



38. మయస్కర నమస్తుభ్యం శఙ్కరాయ నమోనమః
నమశ్శివాయ శర్వాయ నమ శ్శివతరాయ చ
39. నమస్తీర్థ్యాయ కూల్యాయ నమః పార్యాయ తే నమః
అవార్యాయ నమస్తేస్తు నమః ప్రతరణాయచ
40. నమ ఉత్తరణాయాపి హరాతార్యాయ తే నమః
ఆలాద్యాయ నమస్తేస్తు భక్తానాం వరదాయ చ
41. నమ శ్శష్ప్యాయ ఫేన్యాయ సికత్యాయ నమోనమః
ప్రవాహ్యాయ నమస్తేస్తు హ్రస్వాయాస్తు నమోనమః
42. వామనాయ నమస్తేస్తు బృహతేచ నమోనమః
వర్షీయసే నమస్తేస్తు నమో వృద్ధాయతే నమః
43. సంవృధ్వనే నమస్తుభ్య మగ్రియాయ నమోనమః
ప్రథమాయ నమస్తుభ్య మాశవే చాజిరాయ చ
44. శీఘ్రియాయ నమస్తేస్తు శీభ్యాయ చ
నమోనమః
నమ ఊర్మ్యాయ శర్వాయాఽ_ప్యవస్వన్యాయ
తే నమః



45. స్రోతస్యాయ నమస్తుభ్యం ద్వీప్యాయచ నమోనమః
జ్యేష్ఠాయ చ నమస్తుభ్యం కనిష్ఠాయ నమోనమః
46. పూర్వజాయ నమస్తుభ్యం నమో స్త్వవరజాయచ
మధ్యమాయ నమస్తుభ్య మపగల్భాయ తే నమః
47. జఘన్యాయ నమస్తుభ్యం  బుధ్నియాయ నమో నమః
సోభ్యాయ ప్రతిసర్యాయ యామ్యాయ చ నమోనమః
48. క్షేమ్యాయ చ నమస్తుభ్యం యామ్యాయ చ నమోనమః
ఉర్వర్యాయ నమస్తుభ్యం ఖల్యాయచ నమోనమః
49. శ్లోక్యాయ చావసాన్యాయాఽ వస్వన్యాయ చ తే నమః
నమో వన్యాయ కక్ష్యాయ మౌఞ్జ్యాయ చ నమోనమః
50. శ్రవాయ చ నమస్తుభ్యం ప్రతిశ్రవ నమోనమః
ఆశుషేణాయ శూరాయ నమోస్త్వాశు రథాయ చ
51. వరూథినే వర్మిణే చ బిల్మినే చ నమోనమః
శ్రుతాయ శ్రుత సేనాయ నమః కవచినే నమః
52. దున్దుభ్యాయ నమస్తుభ్య మాహనన్యాయ తే నమః
ప్రహితాయ నమస్తుభ్యం ధృష్ణవే ప్రమృశాయచ
53. పారాయ పారవిన్దాయ నమస్తీక్ష్ణేషవే నమః
సుధన్వనే నమస్తుభ్యం స్వాయుధాయ నమోనమః
54. నమః స్రుత్యాయ పథ్యాయ నమః కాట్యాయ తే నమః
నమో నీప్యాయ సూద్యాయ సరస్యాయ చ తే నమః
55. నమో నాద్యాయ భవ్యాయ వైశన్తాయ నమోనమః
అవట్యాయ నమస్తుభ్యం నమః కూప్యాయ తే నమః
56. అవర్ష్యాయ చ వర్ష్యాయ మేఘ్యాయ చ నమో నమః
విద్యుత్యాయ నమస్తుభ్య మీధ్రియాయ నమోనమః
57. ఆతప్యాయ నమస్తుభ్యం వాత్యాయచ నమోనమః
రేష్మియాయ నమస్తుభ్యం వాస్తవ్యాయ చ తే నమః
58. వాస్తుపాయ నమస్తుభ్యం నమస్సోమాయతే నమః
నమో రుద్రాయ తామ్రాయా ప్యరుణాయ చ తే
నమః





59. నమ ఉగ్రాయ భీమాయ నమ శృఙ్గాయ తే నమః
నమ స్తీర్థ్యాయ కూల్యాయ సికత్యాయ నమోనమః

60. ప్రవాహ్యాయ నమస్తుభ్య మిరిణ్యాయ నమోనమః
నమస్తే చన్ద్ర చూడాయ ప్రపథ్యాయ నమోనమః

61. కింశిలాయ నమస్తేస్తు క్షయణాయ చ తే నమః
కపర్దినే నమస్తేస్తు నమస్తేస్తు పులస్తయే

62. నమో గోష్ఠ్యాయ గృహ్యాయ గ్రహాణాం పతయే నమః
సమస్తల్ప్యాయ గేహ్యాయ గుహావాసాయతే నమః

63. కాట్యాయ గహ్వరేష్ఠాయ హ్రదయ్యాయ చ తే నమః
నివేష్ప్యాయ నమస్తుభ్యం పాంసవ్యాయ తే నమః

64. రజస్యాయ నమస్తుభ్యం పరాత్పర తరాయ చ
నమస్తే హరికేశాయ శుష్క్యాయ చ నమోనమః

65. హరిత్యాయ నమస్తుభ్యం హరిద్వర్ణాయ తే నమః
నమ ఉర్వ్యాయ సూర్మ్యాయ పర్ణ్యాయ చ నమోనమః



66. నమోపగురమాణాయ పర్ణశద్యాయ తే నమః
అభిఘ్నతే చాఖ్ఖిదతే నమః ప్రఖ్ఖిదతే నమః

67. విశ్వరూపాయ విశ్వాయ విశ్వాధారాయతే నమః
త్ర్యమ్బకాయ చ రుద్రాయ గిరిజాపతయే నమః

68. మణికోటీర కోటిస్థ కాన్తిదీప్తాయ తే నమః
వేదవేదాన్త వేద్యాయ వృషారూఢాయ తే నమః

69. అవిజ్ఞేయస్వరూపాయ సున్దరాయ నమోనమః
ఉమాకాన్త నమస్తేస్తు నమస్తే సర్వసాక్షిణే

70. హిరణ్యబాహవే తుభ్యం హిరణ్యాభరణాయ చ
నమో హిరణ్యరూపాయ రూపాతీతాయ తే నమః

71. హిరణ్యపతయే తుభ్య మంబికాపతయే నమః
ఉమాయాఃపతయే తుభ్యం నమఃపాప
ప్రణాశక

72. మీఢుష్టమాయ దుర్గాయ కద్రుద్రాయ ప్రచేతసే
తవ్యసే బిల్వపూజ్యాయ నమః కళ్యాణరూపిణే



73. అపారకళ్యాణ గుణార్ణవాయ శ్రీ నీలకంఠాయ నిరంజనాయ
కాలాంతకాయాపి నమోనమస్తే దిక్కాలరూపాయ నమోనమస్తే
74. వేదాంతబృందస్తుత సద్గుణాయ గుణప్రవీణాయ గుణాశ్రయాయ
శ్రీ విశ్వనాథాయ నమోనమస్తే కాశీనివాసాయ నమోనమస్తే
75. అమేయసౌందర్య సుధానిధాన సమృద్ధిరూపాయ నమోనమస్తే
ధరాధరాకార నమోనమస్తే ధారాస్వరూపాయ నమోనమస్తే
76. నీహారశైలాత్మజ హృద్విహార ప్రకాశహార ప్రవిభాసి వీర
వీరేశ్వరాऽపార దయానిధాన పాహి ప్రభో పాహి నమోనమస్తే

వ్యాస ఉవాచ

ఏవం స్తుత్వా మహాదేవం ప్రణిపత్య పునఃపునః
కృతాఞ్జలిపుట స్తస్థౌ పార్శ్వే డుంఠివినాయకః
త మాలోక్య సుతం ప్రాప్తం వేదవేదాఙ్గపారగమ్
స్నేహాశ్రుధారా సంవీతం ప్రాహ డుంఠిం సదాశివః
ఇతి శ్రీ శివరహస్యే హరాఖ్యే తృతీయాంశే పూర్వార్ధే
గణేశకృత రుద్రాऽధ్యాయస్తుతిః నామ దశమోధ్యాయః
అనేన శ్రీ గణేశకృత శ్లోకాత్మక రుద్రాధ్యాయ పారాయణేన
శ్రీ విశ్వేశ్వర స్సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు ॥



## శివ పంచాక్షర స్తోత్రమ్

నాగేంద్ర హారాయ త్రిలోచనాయ
భస్మాంగ రాగాయ మహేశ్వరాయ ।
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై నకారాయ నమశ్శివాయ ॥

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ ।
మందారముఖ్యబహుపుష్ప సుపూజితాయ
తస్మై మకారాయ నమశ్శివాయ ॥

శివాయ గౌరీవదనారవింద
సూర్యాయ దక్షాధ్వర నాశనాయ ।



శ్రీ నీలకంఠాయ వృషధ్వజాయ
తస్మై శికారాయ నమశ్శివాయ ॥
వసిష్ఠ కుంభోద్భవ గౌతమాది
మునీంద్ర దేవార్చిత శేఖరాయ ।
చంద్రార్కవైశ్వానర లోచనాయ
తస్మై వకారాయ నమశ్శివాయ ॥
యక్షస్వరూపాయ జటాధరాయ
పినాకహస్తాయ సనాతనాయ ।
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై యకారాయ నమశ్శివాయ ॥
పంచాక్షరమిదం పుణ్యం యఃపఠేత్ శివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేనసహ మోదతే ।
ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచితం
శివపంచాక్షర స్తోత్రం సంపూర్ణమ్ ॥



## శివాష్టకమ్

శ్రీకృష్ణజన్మ ఖండాంతర్గతం

ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం
జగన్నాథనాథం సదానంద భాజమ్ ।
భవద్భవ్య భూతేశ్వరం భూతనాథం
శివం శంకరం శంభు మీశానమీడే ॥
గళే రుండమాలం తనౌ సర్పజాలం
మహాకాల కాలం గణేశాదిపాలమ్ ।
జటాజూట గంగోత్తరంగైర్విశాలం ॥శివం॥
ముదామాకరం మండనం మండయంతం
మహామండలం భస్మభూషాధరం తమ్ ।
అనాదిం హ్యపారం మహామోహమారం ॥శివం॥
వ(త) టాధోనివాసం మహాట్టాట్ట హాసం
మహాపాపనాశం సదాసుప్రకాశమ్ ।
గిరీశం గణేశం సురేశం మహేశం ॥శివం॥



గిరీంద్రాత్మజా సంగృహీతార్ధదేహం
గిరౌ సంస్థితం సర్వదాసన్న గేహమ్ ।
పరబ్రహ్మ బ్రహ్మాదిభి ర్వంద్య మానం ॥శివం॥

కపాలం త్రిశూలం కరాభ్యాం దధానం
పదాంభోజ నమ్రాయ కామం దదానమ్ ।
బలీవర్ధయానం సురాణాం ప్రధానం ॥శివం॥

శరచ్చంద్రగాత్రం గ (గు)ణానందపాత్రం
త్రినేత్రం పవిత్రం ధనేశస్యమిత్రమ్ ।
అపర్ణాకళత్రం సదాసచ్చరిత్రం ॥శివం॥

హరం సర్పహారం చితాభూ విహారం
భవం వేదసారం సదానిర్వికారమ్ ।
శ్మశానే వసంతం మనోజం దహంతం ॥శివం॥

స్వయం యః ప్రభాతే నరశ్శూలపాణేః
పఠేత్స్తోత్ర రత్నం త్విహప్రాప్య రత్నమ్ ।
సుపుత్రం సుధాన్యం సుమిత్రం కళత్రమ్
విచిత్రైస్స మారాధ్యమోక్షం ప్రయాతి ॥

ఇతి శ్రీకృష్ణ జన్మఖండే శివాష్టకస్తోత్రం సంపూర్ణమ్.



## శివతాండవస్తోత్రమ్

జటాటవీ గలజ్జల ప్రవాహ పావితస్థలే
గలే వలంబ్య లంబితాం భుజంగ తుంగ మాలికాం ।
దమడ్డమడ్డమడ్డమ న్నినాదవడ్డమర్వయం
చకార చండతాండవం తనోతు నశ్శివశ్శివమ్ ॥

జటాకటాహ సంభ్రమ భ్రమన్నిలింప నిర్ఝరీ
విలోల వీచివల్లరీ విరాజమాన మూర్ధని ।
ధగద్ధగద్ధగజ్జ్వల ల్లలాటపట్టపావకే
కిశోరచంద్రశేఖరే రతిః ప్రతిక్షణం మమ ॥

ధరాధరేంద్రనందినీ విలాస బంధు బంధుర
స్ఫురద్దృ (ద్ది) గంత సంతతి ప్రమోద మానమానసే ।



కృపాకటాక్షధోరణీ నిరుద్ధ దుర్ధరాపది
క్వచిద్దిగంబరే మనో వినోదమేతు వస్తుని ॥
జటాభుజంగ పింగళ స్ఫురత్ఫణా మణిప్రభా
కదంబకుంకుమ ద్రవ ప్రలిప్త దిగ్వధూ ముఖే ।
మదాంధ సింధుర స్ఫుర త్త్వగు త్తరీయ మేదురే
మనోవినోద మద్భుతం బిభర్తు భూతభర్తరి ॥
సహస్రలోచన ప్రభృత్యశేషలేఖ శేఖర
ప్రసూన ధూళిధోరణీ విధూసరాంఘ్రి పీఠభూః ।
భుజంగరాజమాలయా నిబద్ధజాట జూటకః
శ్రియై చిరాయజాయతాం చకోరబంధు శేఖరః ॥
లలాట చత్వరజ్వల ద్ధనంజయ స్ఫులింగభా
నిపీతపంచసాయకం నమన్ని లింపనాయకమ్ ।
సుధామయూఖలేఖయా విరాజమాన శేఖరం
మహాకపాలి సంపదే శిరోజటాల మస్తునః ॥



కరాళఫాల పట్టికా ధగద్ధగద్ధగజ్వల
ద్ధనంజయాహుతీకృత ప్రచండ పంచసాయకే ।
ధరాధరేంద్రనందినీ కుచాగ్ర చిత్ర పత్రక
ప్రకల్పనైక శిల్పిని త్రిలోచనే మ(ర)తిర్మమ॥
నవీన మేఘ మండలీ నిరుద్ధ దుర్ధర స్ఫురత్
కుహూ నిశీథినీ తమః ప్రబంధ బద్ధకంధరః ।
నిలింప నిర్ఝరీ ధర స్తనోతు కృత్తిసింధురః
కళానిధాన బంధుర శ్శ్రియం జగద్ధురంధరః ॥
ప్రఫుల్లనీలపంకజ ప్రపంచకాలిమచ్ఛటా (ప్రభా)
వలం (విడం)బి కంఠ కందళీ రుచిప్రబంధ కంధరమ్ ।
స్మరచ్ఛిదం పురచ్ఛిదం భవచ్ఛిదం మఖచ్ఛిదం
గజచ్ఛిదంధకచ్ఛిదం తమంతకచ్ఛిదం భజే ॥
అఖ(గ)ర్వ సర్వమంగళా కళాకదంబ మంజరీ
రసప్రవాహ మాధురీ విజృంభణా
మధువ్రతమ్ ।



స్మరాంతకం పురాంతకం భవాంతకం మఖాంతకం
గజాంతకాంధ కాంతకం తమంతకాంతకంభజే ॥
జయత్వదభ్ర విభ్రమ భ్రమద్ భుజంగమ శ్వసద్
వినిర్గమత్ క్రమ స్ఫురత్ కరాల భాల హవ్యవాట్ ।
ధిమిం ధిమిం ధిమిం ధ్వనన్ మృదంగతుంగ మంగళ
ధ్వనిక్రమ ప్రవర్తిత ప్రచండ తాండవశ్శివః ॥
దృషద్విచిత్ర తల్పయో ర్భుజంగ మౌక్తిక స్రజోః
గరిష్ఠరత్న లోష్టయో స్సుహృద్విపక్షపక్షయోః ।
తృణారవిందచక్షుషోః ప్రజామహీ మహేంద్రయోః
సమప్రవృత్తికః కదాసదాశివం భజామ్యహమ్ ॥
కదా నిలింప నిర్ఝరీ నికుంజకోటరే వసన్
విముక్త దుర్మతిస్సదా శిరస్థమంజలిం వహన్ ।
విలోల లోలలోచనో లలామ ఫాలలగ్నకః
శివేతి మంత్రముచ్చరన్కదా సుఖీ భవామ్యహమ్ ॥
ఇమం హి నిత్యమేవ ముక్త ముత్తమోత్తమం స్తవం
పఠన్స్మరన్ బ్రువన్నరో విశుద్ధి మేతి సంతతమ్ ।
హరే గురౌ సుభక్తి మాశు యాతి నాన్యథాగతిం
విమోహనం హి దేహినాం సుశంకరస్య చింతనమ్ ॥
పూజావసాన సమయే దశవక్త్రగీతం
యశ్శంభు పూజనమిదం (పరం) పఠతి ప్రదోషే ।
తస్య స్థిరాంరథగజేంద్ర తురంగయుక్తాం
లక్ష్మీం సదైవ సుముఖీం ప్రదదాతి శంభుః ॥
ఇతి శివతాండవ స్తోత్రం సమాప్తమ్.





# లింగాష్టకమ్

బ్రహ్మమురారి సురార్చిత లింగం
నిర్మలభాసిత శోభిత లింగం ।
జన్మజదుఃఖవినాశకలింగం
తత్ప్రణమామి సదాశివలింగం॥

దేవముని ప్రవరార్చిత లింగం
కామదహన కరుణాకర లింగం
రావణదర్ప వినాశన లింగం ॥తత్ప్రణమామి॥

సర్వసుగంధి సులేపిత లింగం
బుద్ధి వివర్ధన కారణలింగమ్।
సిద్ధసురాసుర వందిత లింగం ॥తత్ప్రణమామి॥

కనక మహామణి భూషిత లింగం
ఫణిపతివేష్టిత శోభిత లింగమ్ ।
దక్షసుయజ్ఞ వినాశన లింగం ॥తత్ప్రణమామి॥



కుంకుమ చందన లేపిత లింగం
పంకజహార సుశోభిత లింగమ్
సంచిత పాపవినాశన లింగం ॥తత్ప్రణమామి॥

దేవగణార్చిత సేవిత లింగం
భావైర్భక్తి భి రేవచ లింగం
దినకరకోటి ప్రభాకర లింగం ॥తత్ప్రణమామి॥

అష్టదళోపరి వేష్టిత లింగం
సర్వసముద్భవ కారణలింగమ్
దినకరకోటి ప్రభాకర లింగం ॥తత్ప్రణమామి॥

సురగురు సురవర పూజిత లింగం
సురవన పుష్ప సదార్చిత లింగమ్
పరమపతిం పరమాత్మక లింగం
॥తత్ప్రణమామి॥

లింగాష్టక మిదం పుణ్యం యః పఠేచ్ఛివ సన్నిధౌ !
శివలోక మవాప్నోతి శివేనసహ మోదతే ॥

ఇతి శ్రీ లింగాష్టకం సంపూర్ణమ్.



# కాలభైరవాష్టకం

దేవరాజ సేవ్యమాన పావనాంఘ్రిం పంకజం
వ్యాళయజ్ఞ సూత్ర మిందు శేఖరం కృపాకరమ్ ।
నారదాది యోగిబృంద వందితం దిగంబరం
కాశికాపురాధినాథ కాలభైరవం భజే ॥

భానుకోటి భాస్వరం భవాబ్ధి తారకం పరం
నీలకంఠ మీప్సితార్థదాయకం త్రిలోచనమ్ ।
కాలకాల మంబుజాక్ష మక్షశూల మక్షరం ॥కాశికా॥

శూలటంక పాశ దండపాణి మాదికారణం
శ్యామకాయ మాదిదేవ మక్షరం నిరామయమ్ ।
భీమవిక్రమం ప్రభుం విచిత్ర తాండవప్రియం ॥కాశికా॥

భక్తిముక్తిదాయకం ప్రశస్త చారు విగ్రహం
భక్తవత్సలం స్థితం సమస్తలోక విగ్రహమ్
నిక్వణన్ మనోజ్ఞ హేమ కింకిణీ లసత్కటిం ॥కాశికా॥

ధర్మసేతుపాలకం త్వధర్మ మార్గ నాశకం
కర్మపాశమోచకం సుశర్మదాయకం విభుం ।
స్వర్ణవర్ణ కేశపాశ శోభితాంగ మండలం ॥కాశికా॥

రత్న పాదుకా ప్రభాభి రామ పాదయుగ్మకం
నిత్య మద్వితీయ మిష్టదైవతం నిరంజనం ।
మృత్యుదర్పనాశనం కరాళ దంష్ట్ర భీషణం ॥కాశికా॥

అట్టహాస భిన్న పద్మజాండ కోశ సంతతిం
దృష్టిపాత నష్టపాపజాల ముగ్రనాశనం।
అష్టసిద్ధిదాయకం కపాలమాలికాధరం ॥కాశికా॥

భూతసంఘనాయకం విశాలకీర్తిదాయకం
కాశివాసిలోక పుణ్యపాపశోధకం విభుం ।
నీతిమార్గకోవిదం పురాతనం జగత్ప్రభుం
॥కాశికా॥





కాలభైరవాష్టకం పఠంతి యే మనోహరం
జ్ఞానముక్తి సాధనం విచిత్ర పుణ్యవర్ధనం ।
శోక మోహ దైన్య లోభ కోప తాప నాశనం
తే ప్రయాంతి కాలభైర వాంఘ్రి సన్నిధిం ధ్రువమ్ ॥

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచితం కాలభైరవాష్టకం సంపూర్ణమ్.

## వేదసార శివస్తోత్రమ్

శ్రీ శంకర భగవత్పాద విరచితమ్

పశూనాం పతిం పాపనాశం పరేశం
గజేంద్రస్య కృత్తిం వసానం వరేణ్యం।
జటాజూటమధ్యే స్ఫురద్గాంగ వారిం
మహదేవ మేకం స్మరామి స్మరారిమ్ ॥

మహేశం సురేశం సురారార్తినాశం
విభుం విశ్వనాథం విభూత్యంగ భూషమ్ ।
విరూపాక్ష మింద్వర్క వహ్ని త్రినేత్రం
సదానందమీడే ప్రభుం పంచవక్త్రమ్ ॥



గిరీశం గణేశం గళే నీలవర్ణం
గజేంద్రాధిరూఢం గుణాతీత రూపమ్ ।
భవం భాస్వరం భస్మనా భూషితాంగం
భవానీ కళత్రం భజే పంచవక్త్రమ్ ॥

శివాకాంత! శంభో! శశాంకార్ధమౌళే
మహేశాన ! శూలిన్ ! జటాజూటధారిన్ ।
త్వమేకో జగద్వ్యాపకో విశ్వరూప
ప్రసీద ప్రసీద ప్రభో ! పూర్ణరూప ॥

పరాత్మాన మేకం జగద్బీజమాద్యం
నిరీహం నిరాకార మోంకార వేద్యం
యతో జాయతే పాల్యతే యేన విశ్వం
తమీశం భజే లీయతే యత్ర విశ్వమ్ ॥

న భూమిర్న చాపోన వహ్నిర్ న వాయు
ర్న చాకాశమాస్తేన తంద్రా న నిద్రా ।



న గ్రీష్మో న శీతం న దేశోన వేషో
నయ స్యాస్తి మూర్తి స్త్రిమూర్తిం త మీడే ॥
అజం శాశ్వతం కారణం కారణానాం
శివం కేవలం భాసకం భాసకానామ్।
తురీయం తమః పార మాద్యంత హీనం
ప్రపద్యే పరం పావనం ద్వైతహీనమ్ ॥
నమస్తే నమస్తే విభో ! విశ్వమూర్తే !
నమస్తే నమస్తే చిదానందమూర్తే।
నమస్తే నమస్తే తపోయోగ గమ్య!
నమస్తే నమస్తే శ్రుతిజ్ఞానగమ్య ॥
ప్రభో! శూలపాణే ! విభో ! విశ్వనాథ !
మహాదేవ ! శంభో ! మహేశ ! త్రినేత్ర !
శివాకాంత! శాంత! స్మరారే ! పురారే !
త్వదన్యో వరేణ్యో న మాన్యో న గణ్యః !
శంభో! మహేశ! కరుణామయ! శూలపాణే !
గౌరీపతే ! పశుపతే ! పశుపాశ నాశిన్ !
కాశీపతే ! కరుణయా జగదేతదేక
స్త్వం హంసి పాసి విదధాసి మహేశ్వరోऽసి॥
త్వత్తో జగద్భవతి దేవ భవస్మరారే
త్వయ్యేవ తిష్ఠతి జగన్మృడ విశ్వనాథ !
త్వయ్యేవ గచ్ఛతి లయం జగదేతదీశ
లింగాత్మకం హర ! చరాచర విశ్వరూపిన్ ॥
ఇతి శ్రీ మచ్ఛంకరాచార్య విరచితం వేదసార శివస్తోత్రం సంపూర్ణమ్.





# ఉమామహేశ్వర స్తోత్రమ్

శ్రీ శంకర భగవత్పాద విరచితమ్

నమశ్శివాభ్యాం నవయౌవనాభ్యాం
పరస్పరాశ్లిష్ట వపుర్ధరాభ్యాం ।
నగేంద్రకన్యా వృషకేతనాభ్యాం
నమోనమ శ్శంకర పార్వతీభ్యాం ॥

నమశ్శివాభ్యాం సరసోత్సవాభ్యాం
నమస్కృతాభీష్ట వరప్రదాభ్యాం ।
నారాయణేనార్చిత పాదుకాభ్యాం ॥నమోనమః॥

నమశ్శివాభ్యాం వృషవాహనాభ్యాం
విరించి విష్ణ్వింద్రసుపూజితాభ్యాం ।
విభూతి పాటీర విలేపనాభ్యాం ॥నమోనమః॥



నమశ్శివాభ్యాం జగదీశ్వరాభ్యాం
జగత్పతిభ్యాం జయవిగ్రహాభ్యాం ।
జంభారి ముఖ్యై రభివందితాభ్యాం ॥నమోనమః॥

నమశ్శివాభ్యాం పరమౌషదాభ్యాం
పంచాక్షరీ పంజర రంజితాభ్యాం ।
ప్రపంచ సృష్టి స్థితి సంహృతాభ్యాం ॥నమోనమః॥

నమశ్శివాభ్యా మతిసుందరాభ్యా
మత్యంత మాసక్త హృదంబుజాభ్యామ్ ।
అశేష లోకైక హితంకరాభ్యాం ॥నమోనమః॥

నమశ్శివాభ్యాం కలినాశనాభ్యాం
కంకాళకల్యాణ వపుర్ధరాభ్యామ్।
కైలాసశైల స్థిత దేవతాభ్యాం ॥నమోనమః॥

నమశ్శివాభ్యాం పశుపాలకాభ్యాం
జగత్రయీ రక్షణ బద్ధహృద్భ్యామ్ ।
సమస్త దేవాసుర పూజితాభ్యాం
॥నమోనమః॥



స్తోత్రం త్రిసంధ్యం శివపార్వతీ భ్యాం
భక్త్యా పఠన్ ద్వాదశకం నరో యః ।
స సర్వసౌభాగ్య ఫలాని భుంక్తే
శతాయురంతే శివలోక మేతి ॥

ఇతి శ్రీమచ్ఛంకరాచార్య విరచితం ఉమామహేశ్వర స్తోత్రమ్

## శ్రీ శంకర వందన స్తోత్రమ్

శ్రీ వ్యాఘ్రపాద మునీంద్ర విరచితమ్

వన్దే శంభు ముమాపతిం సురగురుం వన్దే జగత్కారణం
వన్దే పన్నగభూషణం మృగధరం వన్దే పశూనాం పతిమ్ ।
వన్దే సూర్య శశాంక వహ్ని నయనం వన్దే ముకున్ద ప్రియం
వన్దే భక్త జనాశ్రయం చ వరదం వన్దే శివం శంకరమ్ ॥

వన్దే సర్వజగద్ విహార మతులం వన్దే కరిత్వగ్ ధరం
వన్దే దేవశిఖామణిం శశినిభం వన్దే హరేర్ వల్లభమ్ ।
వన్దే పర్వత కన్యకార్ధ వపుషం వన్దే పరం చిన్మయం ॥వన్దే॥

వన్దే వ్యోమ సభాపతిం నటపతిం వన్దేఽర్క దంతాపహం
వన్దే నిర్మల మాది భూత మనిశం వన్దే మఖధ్వంసినమ్ ।
వన్దే నిత్య మగేంద్రజా ప్రియకరం వన్దేఽతి శాంతాకృతిం ॥వన్దే॥

వన్దే భూరథ మంబుజాక్ష విశిఖం వన్దే త్రయీ వాజినం
వన్దే శైలశరాసనం ఫణిగుణం వన్దేఽబ్ధి తూణీరకమ్ ।
వన్దే పద్మజసారథిం పురహరం వన్దే మహాభైరవం ॥వన్దే॥

వన్దే పంచముఖాంబుజం త్రినయనం వన్దే లలాటేక్షణం
వన్దే వ్యోమకచం జటాసుముకుటం వన్దేఽబ్జ గంగా ధరమ్ ।
వన్దే మారహరం త్రిపుండ్రనిటలం వన్దేఽష్టమూర్త్యాత్మకం ॥వన్దే॥

వన్దే రాజిత పర్వతాగ్ర నిలయం వన్దే సురాధీశ్వరం
వన్దే నిర్గుణ మప్రమేయ మమలం వన్దే యమద్వేషిణమ్ ।
వన్దే కుణ్డలిరాజ కంకణధరం వన్దే సహస్రాననం ॥వన్దే॥



వన్దేఽనంత రవిప్రకాశ మగుణం వన్దే న్ధకస్యాన్తకం
వన్దే పద్మజ విష్ణు గర్వ కులిశం వన్దే దయాంభోనిధిమ్ ।
వన్దే చిత్సభ మీశ్వరం సురనుతం వన్దే త్రిమూర్త్యాత్మకం ॥వన్దే॥
వన్దేఽపస్మృతి శిక్షకం విషహరం వన్దే మృడం ధూర్జటిం
వన్దే విప్రవరై స్సుపూజిత పదం వన్దే భవోత్తారకమ్ ।
వన్దే ధర్మ ముఖార్థదం శ్రుతినుతం వన్దే గురూణాం గురుం ॥వన్దే॥
శార్దూలాంఘ్రి మహర్షిణా విరచితం సంకీర్తయే ద్వందన
స్తోత్రం తద్గతనామభిర్ యజతియః శంభుం సభాయాః పతిమ్ ।
సంధ్యాసు ప్రతివాసరం సునియతో ధర్మాది సత్సంపదః
లబ్ధ్వే హేందు కలాధరస్య సచివో భూత్వా సచ క్రీడతి ॥
ఇతి శ్రీ వ్యాఘ్రపాద మునీంద్ర విరచిత శంకర వందన స్తోత్రం సంపూర్ణమ్

## శ్రీశివ సహస్రనామ స్తోత్రమ్



### శ్రీశివ సహస్రనామ స్తోత్రమ్ పూర్వపీఠిక

వాసుదేవ ఉవాచ:

తతః స ప్రయతో భూత్వా మమ తాత యుధిష్ఠిర!
ప్రాంజలిః ప్రాహ విప్రర్షి ర్నామసంగ్రహ మాదితః 1

ఉపమన్యుః ఉవాచ :

బ్రహ్మప్రోక్తైః ఋషిప్రోక్తై ర్వేద వేదాంగ సంభవైః
సర్వలోకేషు విఖ్యాతం స్తుత్యంస్తోష్యామి నామభిః 2

మహద్భి ర్విహితైః సత్యైః సిద్ధైః సర్వార్థసాధకైః
ఋషిణా తండినా భక్త్యా కృతై ర్వేద కృతాత్మనా 3

యథోక్తై స్సాధుభిః ఖ్యాతై ర్మునిభి స్తత్వదర్శిభిః
ప్రవరం ప్రథమం స్వర్గ్యం సర్వభూత హితం శుభమ్ 4

శ్రుతై స్సర్వత్ర జగతి బ్రహ్మలోకావతారితైః
సత్యైః తత్పరమం బ్రహ్మ బ్రహ్మప్రోక్తం సనాతనమ్ 5

వక్ష్యే యదుకుల శ్రేష్ఠ! శృణుష్వావహితో మమ
వరయైనం భవం దేవం భక్త స్త్వం పరమేశ్వరమ్
6



తేన తే శ్రావయిష్యామి యత్త ద్బ్రహ్మ సనాతనమ్
నశక్యం విస్తరా త్కృత్స్నంవక్తుం సర్వస్య కేనచిత్ **7**

యుక్తేనాపి విభూతీనా మపి వర్షశతై రపి
యస్యాది ర్మధ్య మన్తం చ సురైరపి న గమ్యతే **8**

కస్తస్య శక్నుయా ద్వక్తుం గుణాన్ కార్త్స్న్యేన మాధవ
కింతు దేవస్య మహతః సంక్షిప్తార్థ పదాక్షరమ్ **9**

శక్తితశ్చరితం వక్ష్యే ప్రసాదా త్తస్య ధీమతః
అప్రాప్యతు తతోఽనుజ్ఞాం న శక్యః స్తోతు మీశ్వరః **10**

యదా తేనా భ్యనుజ్ఞాతః స్తుతో వై స తదా మయా
అనాదినిధన స్యాహం జగద్యోనే ర్మహాత్మనః **11**

నామ్నాం కంచి త్సముద్దేశం వక్ష్యా మ్యవ్యక్త యోనినః
వరదస్య వరేణ్యస్య విశ్వరూపస్య ధీమతః **12**



శృణు నామ్నాం చయం కృష్ణ యదుక్తం పద్మయోనినా
దశనామ సహస్రాణి యా న్యాహ ప్రపితామహః **13**

తాని నిర్మథ్య మనసా దధ్నో ఘృత మి వోద్ధృతమ్
గిరే స్సారం యథా హేమ పుష్పసారం యథా మధు **14**

ఘృతా త్సారం యథా మణ్డ స్తథైత త్సార మద్ధృతమ్
సర్వపాపాపహ మిదం చతుర్వేదసమన్వితమ్ **15**
ప్రయత్నే నాధిగన్త వ్యం ధార్యం చ ప్రయతాత్మనా

మాంగల్యం పౌష్టికం చైవ రక్షోఘ్నం పావనం మహత్ **16**

ఇదం భక్తాయ దాతవ్యం శ్రద్దధా న్ఆస్తికాయ చ
నా శ్రద్దధాన రూపాయ నాస్తికా యాజితాత్మనే **17**

యశ్చాభ్యసూయతే దేవం కారణాత్మాన మీశ్వరమ్
స కృష్ణ! నరకం యాతి సహ పూర్వైః సహాత్మజైః **18**

ఇదం ధ్యాన మిదం యోగ మిదం ధ్యేయ మనుత్తమమ్
ఇదం జప్య మిదం జ్ఞానం రహస్య మిద ముత్తమమ్ **19**



యం జ్ఞాత్వా త్వన్తకాలేఽపి గచ్ఛేత పరమాం గతిమ్
పవిత్రం మంగళం మేధ్యం కల్యాణ మిద ముత్తమమ్ 20

ఇదం బ్రహ్మ పురా కృత్వా సర్వలోక పితామహః
సర్వస్తవానాం రాజత్వే దివ్యానాం సమకల్పయత్ 21

తదా ప్రభృతి చైవాయ మీశ్వరస్య మహాత్మనః
స్తవరాజ ఇతిఖ్యాతో జగ త్యమర పూజితః 22

బ్రహ్మలోకా దయం స్వర్గే స్తవరాజోఽవతారితః
యత స్తణ్డిః పురాప్రాప తేన తణ్డికృతోఽభవత్ 23

స్వర్గా చ్చైవాత్ర భూలోకం తణ్డినా హ్యవతారితః
సర్వమంగల మాంగల్యం సర్వపాప ప్రణాశనమ్ 24

నిగదిష్యే మహాబాహో! స్తవానా ముత్తమం స్తవమ్
బ్రహ్మణా మపి య ద్బ్రహ్మ పరాణా మపి య త్పరమ్ 25

తేజసా మపి య త్తేజ స్తపసా మపి య త్తపః
శాంతానా మపి యశ్శాంతో ద్యుతీనా మపి యా ద్యుతిః 26

దాంతానా మపి యో దాంతో ధీమతా మపి యా చ ధీః
దేవానా మపి యో దేవః ఋషీణా మపి యస్త్వృ షిః 27

యజ్ఞానా మపి యో యజ్ఞః శివానా మపి యశ్శివః
రుద్రాణా మపి యో రుద్రః ప్రభా ప్రభవతా మపి 28

యోగినా మపి యో యోగీ కారణానాం చ కారణమ్
యతో లోకా స్సంభవన్తి న భవన్తి యతః పునః 29

సర్వభూతాత్మ భూతస్య హర స్యామిత తేజసః
అష్టోత్తర సహస్రంతు నామ్నాం శర్వస్య మే శృణు 30

యచ్ఛ్రుత్వా మనుజవ్యాఘ్ర! సర్వాన్ కామా
నవాప్స్యసి

ఇతి శ్రీ శివ సహస్రనామస్తోత్ర పూర్వపీఠిక



# శ్రీ శివసహస్రనామ స్తోత్రమ్

స్థిరః స్థాణుః ప్రభు ర్భీమః ప్రవరో వరదో వరః
సర్వాత్మా సర్వవిఖ్యాతః సర్వః సర్వకరో భవః 31

జటీ చర్మీ శిఖండీ చ సర్వాంగః సర్వభావనః
హరశ్చ హరిణాక్షశ్చ సర్వభూతహరః ప్రభుః 32

ప్రవృత్తిశ్చ నివృత్తిశ్చ నియతః శాశ్వతో ధ్రువః
శ్మశానవాసీ భగవాన్ ఖచరో గోచరోఽర్దనః 33

అభివాద్యో మహాకర్మా తపస్వీ భూతభావనః
ఉన్మత్తవేష ప్రచ్ఛన్నః సర్వలోక ప్రజాపతిః 34

మహారూపో మహాకాయో వృషరూపో మహాయశాః
మహాత్మా సర్వభూతాత్మా విశ్వరూపో మహాహనుః 35

లోకపాలో ఽన్తర్హితాత్మా ప్రసాదో హయగర్దభిః
పవిత్రం చ మహాంశ్చైవ నియమో నియమాశ్రితః 36

సర్వకర్మా స్వయంభూత ఆది రాదికరో నిధిః
సహస్రాక్షో విశాలాక్షః సోమో నక్షత్ర సాధకః 37

చంద్రః సూర్యః శనిః కేతు ర్గ్రహో గ్రహపతి ర్వరః
అత్రి రత్ర్యా నమస్కర్తా మృగబాణార్పణోఽ నఘః 38
మహాతపా ఘోరతపా అదీనో దీనసాధకః

సంవత్సరకరో మంత్రః ప్రమాణం పరమం తపః 39

యోగీ యోజ్యో మహాబీజో మహారేతా మహాబలః
సువర్ణరేతాః సర్వజ్ఞః సుబీజో బీజవాహనః 40

దశబాహు స్త్వనిమిషో నీలకంఠ ఉమాపతిః
విశ్వరూపః స్వయం శ్రేష్ఠో బలవీరోఽ బలోగణః 41

గణకర్తా గణపతి ర్దిగ్వాసాః కామ ఏవ చ
మంత్రవి త్పరమోమంత్రః సర్వభావకరో హరః 42



కమండలుధరో ధన్వీ బాణహస్తః కపాలవాన్
అశనీ శతఘ్నీ ఖడ్గీ పట్టిసీ చాయుధీ మహాన్ 43

స్రువ హస్తః సురూపశ్చ తేజస్తేజస్కరోనిధిః
ఉష్ణీషీ చ సువక్త్ర శ్చ ఉదగ్రో వినతస్తథా 44

దీర్ఘశ్చ హరికేశశ్చ సుతీర్థః కృష్ణ ఏవ చ
శృగాలరూపః సిద్ధార్థో ముండః సర్వశుభంకరః 45

అజశ్చ బహురూపశ్చ గంధధారీ కపర్ద్యపి
ఊర్ధ్వరేతా ఊర్ధ్వలింగ ఊర్ధ్వశాయీ నభస్థలః 46
త్రిజటీ చీరవాసాశ్చ రుద్రః సేనాపతి ర్విభుః

అహశ్చరో నక్తంచర స్తిగ్మమన్యుః సువర్చసః 47

గజహా దైత్యహా కాలో లోకధాతా గుణాకరః
సింహశార్దూల రూపశ్చ ఆర్ద్రచర్మాంబరావృతః 48



కాలయోగీ మహానాదః సర్వకామ శ్చతుష్పథః
నిశాచరః ప్రేతచారీ భూతచారీ మహేశ్వరః 49

బహుభూతో బహుధరః స్వర్భాను రమితో గతిః
నృత్యప్రియో నిత్యనర్తో నర్తకః సర్వలాలసః 50

ఘోరో మహాతపాః పాశో నిత్యో గిరిరుహో నభః
సహస్రహస్తో విజయో వ్యవసాయో హ్యతంద్రితః 51

అధర్షణో ధర్షణాత్మా యజ్ఞహా కామనాశకః
దక్షయాగాపహారీ చ సుసహో మధ్యమస్తథా 52

తేజోऽపహారీ బలహా ముదితోऽర్థోऽజితోऽవరః
గంభీర ఘోషో గంభీరో గంభీర బలవాహనః 53

న్యగ్రోధరూపో న్యగ్రోధో వృక్షకర్ణ స్థితిర్విభుః
సుతీక్ష్ణ దశనశ్చైవ మహాకాయో మహాననః 54

విష్వక్సేనో హరిర్యజ్ఞః సంయుగా పీడవాహనః
తీక్ష్ణవాసశ్చ హర్యశ్వః సహాయః కర్మకాలవిత్ 55



విష్ణుప్రసాదితో యజ్ఞః సముద్రో బడబాముఖః
హుతాశన సహాయశ్చ ప్రశాంతాత్మా హుతాశనః 56

ఉగ్రతేజా మహాతేజా జన్యో విజయకాలవిత్
జ్యోతిషా మయనం సిద్ధిః సర్వవిగ్రహ ఏవ చ 57

శిఖీ ముండీ జటీ జ్వాలీ మూర్తిజో మూర్ధగో బలీ
వేణవీ పణవీ తాళీ ఖలీ కాలకటంకటః 58

నక్షత్ర విగ్రహమతి ర్గుణబుద్ధి ర్లయోఽగమః
ప్రజాపతి ర్విశ్వబాహు ర్విభాగః సర్వగోఽముఖః 59

విమోచనః సుసరణో హిరణ్యకవచోద్భవః
మేఢ్రజో బలచారీ చ మహీచారీ స్రుత స్తథా 60

సర్వతూర్యనినాదీ చ సర్వాతోద్యపరిగ్రహః
వ్యాళరూపో గుహావాసీ గుహోమాలీ తరంగవిత్ 61

త్రిదశః త్రికాలధృక్కర్మ సర్వబంధ విమోచనః
బంధన స్త్వసురేంద్రాణాం యుధి శత్రువినాశనః 62

సాంఖ్య ప్రసాదో దుర్వాసాః సర్వసాధు నిషేవితః
ప్రస్కన్దనో విభాగజ్ఞో అతుల్యో యజ్ఞభాగవిత్ 63

సర్వవాసః సర్వచారీ దుర్వాసా వాసవోఽమరః
హైమో హేమకరోఽయజ్ఞః సర్వధారీ ధరోత్తమః 64

లోహితాక్షో మహాక్షశ్చ విజయాక్షో విశారదః
సంగ్రహో నిగ్రహః కర్తా సర్పచీర నివాసనః 65

ముఖ్యోఽముఖ్యశ్చ దేహశ్చ కాహలిః సర్వకామదః
సర్వకాల ప్రసాదశ్చ సుబలో బలరూపధృక్ 66

సర్వకామవరశ్చైవ సర్వదః సర్వతోముఖః
ఆకాశ నిర్విరూపశ్చ నిపాతీ హ్యవశః ఖగః 67

రౌద్రరూపోఽంశురాదిత్యో బహురశ్మిః సువర్చసీ
వసువేగో మహావేగో మనోవేగో నిశాచరః 68



సర్వవాసీ శ్రియావాసీ ఉపదేశకరోఽకరః
మునిరాత్మ నిరాలోకః సంభగ్నశ్చ సహస్రదః 69

పక్షీ చ పక్షరూపశ్చ అతిదీప్తో విశాంపతిః
ఉన్మాదో మదనః కామో హ్యశ్వత్థోఽర్థకరో యశః 70

వామదేవశ్చ వామశ్చ ప్రాగ్దక్షిణశ్చ వామనః
సిద్ధయోగీ మహర్షి శ్చ సిద్ధార్థ స్సిద్ధసాధకః 71

భిక్షుశ్చ భిక్షురూపశ్చ విపణో మృదురవ్యయః
మహాసేనో విశాఖశ్చ షష్టిభాగో గవాంపతిః 72

వజ్రహస్తశ్చ విష్కంభీ చమూస్తంభన ఏవ చ
వృత్తావృత్తకర స్తాలో మధు ర్మధుకలోచనః 73

వాచస్పత్యో వాజసనో నిత్యమాశ్రమపూజితః
బ్రహ్మచారీ లోకచారీ సర్వచారీ విచారవిత్ 74

ఈశాన ఈశ్వరః కాలో నిశాచారీ పినాకవాన్
నిమిత్తస్థో నిమిత్తం చ నందిర్నందికరో హరిః 75

నందీశ్వరశ్చ నందీ చ నందనో నందివర్ధనః
భగహారీ నిహంతా చ కాలో బ్రహ్మా పితామహః 76

చతుర్ముఖో మహాలింగ శ్చారులింగ స్తథైవ చ
లింగాధ్యక్షః సురాధ్యక్షో యోగాధ్యక్షో యుగావహః 77
బీజాధ్యక్షో బీజకర్తా అధ్యాత్మానుగతో బలః
ఇతిహాసః సకల్పశ్చ గౌతమోఽథ నిశాకరః 78

దంభో హ్యదంభో వైదంభో వశ్యో వశకరః కలిః
లోకకర్తా పశుపతి ర్మహాకర్తా హ్యనౌషధః 79

అక్షరం పరమంబ్రహ్మ బలవ చ్ఛక్ర ఏవ చ
నీతిర్హ్యనీతిః శుద్ధాత్మా శుద్ధో మాన్యో గతాగతః 80

బహుప్రసాదః సుస్వప్నో దర్పణోఽథ త్వమిత్రజిత్
వేదకారో మంత్రకారో విద్వాన్ సమరమర్దనః 81



మహామేఘనివాసీ చ మహాఘోరో వశీకరః
అగ్నిజ్వాలో మహాజ్వాలో అతిధూమ్రో హుతో హవిః 82

వృషణః శంకరో నిత్యం వర్చస్వీ ధూమకేతనః
నీల స్తథాంగలుబ్ధశ్చ శోభనో నిరవగ్రహః 83

స్వస్తిదః స్వస్తిభావశ్చ భాగీ భాగకరో లఘుః
ఉత్సంగశ్చ మహాంగశ్చ మహాగర్భ పరాయణః 84

కృష్ణవర్ణ స్సువర్ణశ్చ ఇంద్రియం సర్వదేహినామ్
మహాపాదో మహాహస్తో మహాకాయో మహాయశాః 85

మహామూర్ధా మహామాత్రో మహానేత్రో నిశాలయః
మహాన్తకో మహాకర్ణో మహోష్ఠశ్చ మహాహనుః 86

మహానాసో మహాకంబు ర్మహాగ్రీవః శ్మశానభాక్
మహావక్షా మహోరస్కో హ్యంతరాత్మా మృగాలయః 87

లంబనో లంబితోష్ఠశ్చ మహామాయః పయోనిధిః
మహాదంతో మహాదంష్ట్రో మహాజిహ్వో మహాముఖః 88

మహానఖో మహారోమా మహాకేశో మహాజటః
ప్రసన్నశ్చ  ప్రసాదశ్చ ప్రత్యయో గిరిసాధనః 89

స్నేహనోఽ స్నేహనశ్చైవ అజితశ్చ మహామునిః
వృక్షాకారో వృక్షకేతు రనలో వాయువాహనః 90

గండలీ మేరుధామా చ దేవాధిపతి రేవచ
అథర్వశీర్షః సామాస్యః ఋక్సహస్రామితేక్షణః 91

యజుః పాదభుజో గుహ్యః ప్రకాశో జంగమస్తథా
అమోఘార్థః ప్రసాదశ్చ అభిగమ్యః సుదర్శనః 92

ఉపకారః ప్రియః సర్వః కనకః కాంచనచ్ఛవిః
నాభి ర్నందికరో భావః పుష్కరః స్థపతిః స్థిరః 93

ద్వాదశ స్త్రాసనశ్చాద్యో యజ్ఞో యజ్ఞసమాహితః
నక్తం కలిశ్చ కాలశ్చ మకరః కాలపూజితః 94



సగణో గణకారశ్చ భూతవాహనసారథిః
భస్మశయో భస్మగోప్తా భస్మభూత స్తరు ర్గణః 95

లోకపాల స్తథాలోకో మహాత్మా సర్వపూజితః
శుక్ల స్త్రిశుక్లః సంపన్నః శుచిర్భూత నిషేవితః 96

ఆశ్రమస్థః క్రియావస్థో విశ్వకర్మమతి ర్వరః
విశాలశాఖ స్తామ్రోష్ఠో హ్యంబుజాలః సునిశ్చలః 97

కపిలః కపిశః శుక్ల ఆయుశ్చైవ పరోఽపరః
గంధర్వో హ్యదితి స్తార్క్ష్యః సువిజ్ఞేయో సుశారదః 98

పరశ్వధాయుధో దేవ అనుకారీ సుబాంధవః
తుంబవీణో మహాక్రోధ ఊర్ధ్వరేతా జలేశయః 99

ఉగ్రో వంశకరో వంశో వంశనాదో హ్యనిందితః
సర్వాంగరూపో మాయావీ సుహృదో హ్యనిలోఽనలః 100



బంధనో బంధకర్తా చ సుబంధన విమోచనః
సయజ్ఞారిః సకామారి ర్మహాదంష్ట్రో మహాయుధః 101

బహుధానిందితః శర్వః శంకరః శంకరోఽధనః
అమరేశో మహాదేవో విశ్వదేవః సురారిహా 102

అహిర్బుధ్న్యోఽనిలాభశ్చ చేకితానో హవిస్తథా
అజైక పాచ్చ కాపాలీ త్రిశంకు రజితః శివః 103

ధన్వంతరి ర్ధూమకేతుః స్కందో వైశ్రవణస్తథా
ధాతా శక్రశ్చ విష్ణుశ్చ మిత్ర స్త్వష్టా ధ్రువో ధరః 104

ప్రభావః సర్వగోవాయు రర్యమా సవితా రవిః
ఉషంగుశ్చ విధాతా చ మాంధాతా భూతభావనః 105

విభు ర్వర్ణవిభావీ చ సర్వకామగుణావహః
పద్మనాభో మహాగర్భ శ్చంద్రవక్త్రోఽనిలోఽనలః
106

బలవాం శ్చోపశాంతశ్చ పురాణః పుణ్యచంచు రీ
కురుకర్తా కురువాసీ కురుభూతో గుణౌషధః 107



సర్వాశయో దర్భచారీ సర్వేషాం ప్రాణినాం పతిః
దేవదేవః సుఖాసక్తః సదసత్సర్వరత్నవిత్ 108

కైలాసగిరివాసీ చ హిమవద్గిరి సంశ్రయః
కూలహారీ కూలకర్తా బహువిద్యో బహుప్రదః 109

వణిజో వర్ధకీ వృక్షో వకుళ శ్చందన శ్ఛదః
సారగ్రీవో మహాజత్రు రలోలశ్చ మహౌషధః 110

సిద్ధార్థకారీ సిద్ధార్థ శ్ఛందోవ్యాకరణోత్తరః
సింహనాదః సింహదంష్ట్రః సింహగః సింహవాహనః 111

ప్రభావాత్మా జగత్కాలఃస్థాలో లోకహిత స్తరుః
సారంగో నవచక్రాంగః కేతుమాలీ సభావనః 112

భూతాలయో భూతపతి రహోరాత్ర మనిందితః
వాహితా సర్వభూతానాం నిలయశ్చ విభు ర్భవః 113

అమోఘ స్సంయతో హ్యశ్వో భోజనః ప్రాణధారణః 114

ధృతిమాన్ మతిమాన్ దక్షః సత్కృతశ్చ యుగాధిపః
గోపాలి ర్గోపతి ర్గ్రామో గోచర్మవసనో హరిః 115

హిరణ్యబాహుశ్చ తథా గుహాపాలః ప్రవేశినామ్
ప్రకృష్టారి ర్మహాహర్షో జితకామో జితేంద్రియః 116

గాంధారశ్చ సువాసశ్చ తపస్సక్తో రతి ర్నరః
మహాగీతో మహానృత్యో హ్యప్సరోగణ సేవితః 117

మహాకేతు ర్మహాధాతు ర్నైకసానుచరశ్చలః

ఆవేదనీయ ఆదేశః సర్వగంధసుఖావహః 118
తోరణస్తారణో వాతః పరిధీ పతిఖేచరః

సంయోగో వర్ధనో వృద్ధో అతివృద్ధో గుణాధికః 119

నిత్య ఆత్మ సహాయశ్చ దేవాసురపతిః పతిః
యుక్తశ్చ యుక్తబాహుశ్చ దేవో దివి సుపర్వణః 120



ఆషాఢశ్చ సుషాఢశ్చ ధ్రువోஉథ హరిణో హరః
వపు రావర్తమానేభ్యో వసుశ్రేష్ఠో మహాపథః 121
శిరోహారీ విమర్శశ్చ సర్వలక్షణ లక్షితః
అక్షశ్చ రథయోగీ చ సర్వయోగీ మహాబలః 122
సమామ్నాయోஉసమామ్నాయ స్తీర్థదేవో మహారథః
నిర్జీవో జీవనో మంత్రః శుభాక్షో బహుకర్కశః 123
రత్నప్రభూతో రక్తాంగో మహార్ణవ నిపానవిత్
మూలం విశాలో హ్యమృతో వ్యక్తావ్యక్త స్తపోనిధిః 124
ఆరోహణోஉధిరోహశ్చ శీలధారీ మహాయశాః
సేనాకల్పో మహాకల్పో యోగో యుగకరో హరిః 125
యుగరూపో మహారూపో మహానాగహనో వధః
న్యాయనిర్వపణః పాదః పండితో హ్యచలోపమః 126



బహుమాలో మహామాలః శశీహర సులోచనః
విస్తారో లవణః కూప స్త్రియుగః సఫలోదయః 127
త్రిలోచనో విషణ్ణాంగో మణివిద్ధో జటాధరః
బిందు ర్విసర్గః సుముఖః శరః సర్వాయుధః సహః 128
నివేదనః సుఖాజాతః సుగంధారో మహాధనుః
గంధపాలీ చ భగవా నుత్థానః సర్వకర్మణామ్ 129
మంథానో బహులో వాయుః సకలః సర్వలోచనః
తలస్తాలః కరస్థాలీ ఊర్ధ్వసంహననో మహాన్ 130
ఛత్రం సుచ్ఛత్రో విఖ్యాతో లోకః సర్వాశ్రయః క్రమః
ముండో విరూపో వికృతో దండీ కుండీ వికుర్వణః
131
హర్యక్షః కకుభో వజ్రీ శతజిహ్వః సహస్రపాత్
సహస్రమూర్ధా దేవేంద్రః సర్వదేవమయో గురుః
132



సహస్రబాహుః సర్వాంగః శరణ్యః సర్వలోకకృత్
పవిత్రం త్రికకున్మంత్రః కనిష్ఠః కృష్ణపింగళః 133

బ్రహ్మదండ వినిర్మాతా శతఘ్నీ పాశశక్తిమాన్
పద్మగర్భో మహాగర్భో బ్రహ్మగర్భో జలోద్భవః 134

గభస్తి ర్బ్రహ్మకృ ద్బ్రహ్మీ బ్రహ్మవి ద్బ్రాహ్మణో గతిః
అనంతరూపో నైకాత్మా తిగ్మతేజాః స్వయంభువః 135

ఊర్ధ్వగాత్మా పశుపతి ర్వాతరంహా మనోజవః
చందనీ పద్మనాలాగ్రః సురభ్యుత్తరణో నరః 136

కర్ణికార మహాస్రగ్వీ నీలమౌళిః పినాకధృత్
ఉమాపతి రుమాకాంతో జాహ్నవీధృదుమాధవః 137

వరో వరాహో వరదో వరేణ్యః సుమహాస్వనః
మహాప్రసాదో దమనః శత్రుహా శ్వేతపింగళః 138



ప్రీతాత్మా పరమాత్మా చ ప్రయతాత్మా ప్రధానధృత్
సర్వపార్శ్వముఖ స్త్ర్యక్షో ధర్మసాధారణో వరః 139

చరాచరాత్మా సూక్ష్మాత్మా అమృతో గోవృషేశ్వరః
సాధ్యర్షి ర్వసురాదిత్యః వివస్వాన్ సవితాఽమృతః 140

వ్యాసః సర్గః ససంక్షేపో విస్తరః పర్యయో నరః
ఋతుః సంవత్సరో మాసః పక్షః సంఖ్యాసమాపనః 141

కలా కాష్ఠా లవా మాత్రా ముహూర్తాహః క్షపాః క్షణాః
విశ్వక్షేత్రం ప్రజాబీజం లింగమాద్యస్తు నిర్గమః 142

సదసద్వ్యక్త మవ్యక్తం పితా మాతా పితామహః
స్వర్గద్వారం ప్రజాద్వారం మోక్షద్వారం త్రివిష్టపమ్ 143

నిర్వాణం హ్లాదనశ్చైవ బ్రహ్మలోకః పరాగతిః
దేవాసుర వినిర్మాతా దేవాసుర పరాయణః 144

దేవాసుర గురు ర్దేవో దేవాసుర నమస్కృతః
దేవాసుర మహామాత్రో దేవాసుర గణాశ్రయః 145



దేవాసుర గణాధ్యక్షో దేవాసుర గణాగ్రణీః
దేవాతిదేవో దేవర్షి ర్దేవాసుర వరప్రదః 146

దేవాసురేశ్వరో విశ్వో దేవాసుర మహేశ్వరః
సర్వదేవమయోఽచింత్యో దేవతాత్మాఽఽత్మ సంభవః 147

ఉద్భిత్ త్రివిక్రమో వైద్యో విరజో నీరజోఽమరః
ఈడ్యో హస్తీశ్వరో వ్యాఘ్రో దేవసింహో నరర్షభః 148

విబుధోఽగ్ర వరః సూక్ష్మః సర్వదేవ స్తపోమయః
సుయుక్తః శోభనో వజ్రీ ప్రాసానాం ప్రభవోఽవ్యయః 149

గుహః కాన్తో నిజస్సర్గః పవిత్రం సర్వపావనః
శృంగీ శృంగప్రియో బభ్రూ రాజరాజో నిరామయః 150

అభిరామః సురగణో విరామః సర్వసాధనః
లలాటాక్షో విశ్వదేవో హరిణో బ్రహ్మవర్చసః 151



స్థావరాణాం పతిశ్చైవ నియమేంద్రియ వర్ధనః
సిద్ధార్థ స్సిద్ధభూతార్థోఽచింత్యః సత్యవ్రతః శుచిః 152

వ్రతాధిపః పరం బ్రహ్మ భక్తానాం పరమాగతిః
విముక్తో ముక్తతేజాశ్చ శ్రీమాన్ శ్రీవర్ధనో జగత్ 153

ఫలశ్రుతి

యథా ప్రధానం భగవా నితి భక్త్యా స్తుతో మయా
యన్న బ్రహ్మాదయో దేవా విదుస్తత్త్వేన నర్షయః 154

స్తోతవ్య మర్చ్యం వన్ద్యం చ కఃస్తోష్యతి జగత్పతిమ్
భక్త్యాత్వేవం పురస్కృత్య మయా యజ్ఞపతి ర్విభుః 155

తతోఽభ్యనుజ్ఞాం సంప్రాప్య స్తుతో మతిమతాం వరః
శివమేభిః స్తువన్ దేవం నామభిః పుష్టివర్ధనైః 156

నిత్యయుక్త శ్శుచిర్భక్తః ప్రాప్నో త్యాత్మాన మాత్మనా
157



ఏతద్ధి పరమం బ్రహ్మ పరం బ్రహ్మాధిగచ్ఛతి
ఋషయశ్చైవ  దేవాశ్చ స్తువం త్యేతేన తత్పరమ్ 158

స్తూయమానో మహాదేవ స్తుష్యతే నియతాత్మభిః
భక్తానుకంపీ భగవా నాత్మ సంస్థాకరో విభుః 159

తథైవ చ మనుష్యేషు యే మనుష్యాః ప్రధానతః
ఆస్తికాః శ్రద్ధధానాశ్చ బహుభి ర్జన్మభిః స్తవైః 160

భక్త్యా హ్యనన్యమీశానం పరందేవం సనాతనమ్
కర్మణా మనసా వాచా భావే నామిత తేజసః 161

శయానా జాగ్రమాణాశ్చ వ్రజ న్నుపవిశంస్తథా
ఉన్మిష న్నిమిషంశ్చైవ చిన్తయన్తః పునః పునః 162

శృణ్వన్తః శ్రావయన్తశ్చ కథయన్తశ్చ తే భవమ్
స్తువన్తః స్తూయమానాశ్చ తుష్యన్తి చ రమన్తి చ 163



జన్మకోటి సహస్రేషు నానాసంసారయోనిషు
జంతో ర్విగతపాపస్య భవే భక్తిః ప్రజాయతే 164

ఉత్పన్నా చ భవేభక్తి రనన్యా సర్వభావతః
భావినః కారణే చాస్య సర్వయుక్తస్య సర్వథా 165

ఏతద్దేవేషు దుష్ప్రాపం మనుష్యేషు న లభ్యతే
నిర్విఘ్నా నిశ్చలా రుద్రే భక్తి రవ్యభిచారిణీ 166

తస్యైవ చ ప్రసాదేన భక్తి రుత్పద్యతే నృణామ్
యేన యాన్తి పరాంసిద్ధిం తద్భావగత చేతసః 167

యే సర్వభావానుగతాః ప్రపద్యన్తే మహేశ్వరమ్
ప్రపన్న వత్సలో దేవః సంసారాత్ తాన్ సముద్ధరేత్ 168

ఏవ మన్యే వికుర్వన్తి దేవాః సంసారమోచనమ్
మనుష్యాణాం ఋతే దేవం నాన్యా శక్తిస్తపోబలమ్ 169

ఇతి తే నేంద్ర కల్పేన భగవాన్ సదసత్పతిః
కృత్తివాసాః స్తుతః కృష్ణ! తణ్డినా శుభబుద్ధినా 170



స్తవమేతం భగవతో బ్రహ్మా స్వయ మధారయత్
గీయతే చ స బుద్ధ్యేత బ్రహ్మా శంకరసన్నిధౌ 171

ఇదం పుణ్యం పవిత్రం చ సర్వదా పాపనాశనమ్
యోగదం మోక్షదం చైవ స్వర్గదం తోషదం తథా 172

ఏవ మేతత్ పఠంతే య ఏకభక్త్యాతు శంకరమ్
యాగతిః సాంఖ్యయోగానాం వ్రజంత్యేతాం గతిం తథా 173

స్తవమేతం ప్రయత్నేన సదా రుద్రస్య సన్నిధౌ
అబ్దమేకం చరేద్భక్తః ప్రాప్నుయా దీప్సితం ఫలమ్ 174

ఏత ద్రహస్యం పరమం బ్రహ్మణో హృది సంస్థితమ్
బ్రహ్మా ప్రోవాచ శక్రాయ శక్రః ప్రోవాచ మృత్యవే 175

మృత్యుః ప్రోవాచ రుద్రేభ్యో రుద్రేభ్య స్తణ్డిమాగమత్
మహతా తపసా ప్రాప్తం స్తణ్డినా బ్రహ్మసద్మని 176



తణ్డిః ప్రోవాచ శుక్రాయ గౌతమాయ చ భార్గవః
వైవస్వతాయ మనవే గౌతమః ప్రాహమాధవ! 177

నారాయణాయ సాధ్యాయ సమాధిష్ఠాయ ధీమతే
యమాయ ప్రాహ భగవాన్ సాధ్యో నారాయణోఽచ్యుతః 178

నాచికేతాయ భగవా నాహ వైవస్వతో యమః
మార్కండేయాయ వార్ష్ణేయ నాచికేతోఽభ్యభాషత 179

మార్కండేయా న్మయా ప్రాప్తో నియమేన జనార్దన!
తవా ప్యహ మమిత్రఘ్న! స్తవం దద్యాం హ్యవిశ్రుతమ్ 180

స్వర్గ్య మారోగ్య మాయుష్యం ధన్యం వేదేన సంమితమ్
నాస్య విఘ్నం వికుర్వన్తి దానవా యక్షరాక్షసాః 181

పిశాచా యాతుధానా వా గుహ్యకా భుజగా అపి
యః పఠేత శుచిః పార్థ! బహ్మచారీ జితేంద్రియః
అభగ్న యోగో వర్షంతు సోఽశ్వమేధఫలం లభేత్
182

ఇతి శ్రీమహాభారతే అనుశాసనపర్వణి దాన
ధర్మ పర్వణి మహాదేవ సహస్రనామ స్తోత్రం నామ
సప్తదశోఽధ్యాయః ॥





# దాక్షిణ్యాన్ని కురిపించే దక్షిణామూర్తి



**జ్ఞా**నం భగవత్ స్వరూపం. ఆ జ్ఞానాన్ని ప్రసాదించాలంటే భగవంతుడే సమర్థుడు. అందుకే గురువులకి గురువు ఆ పరమాత్ముడే.

ఆ పరమేశ్వరునే ఆదిగురువుగా ఆశ్రయిస్తూ 'నారాయణ సమారంభాం' లేదా 'సదాశివ సమారంభాం' - అని ప్రార్థిస్తాం. నారాయణుడన్నా, సదాశివుడన్నా ఒకే పరమేశ్వరుని రెండు నామాలు, రెండు రూపాలు. తత్త్వమొక్కటే.

సదాశివుడు గురువుగా సాక్షాత్కరించిన రూపమే శ్రీదక్షిణామూర్తి. మహా మౌన మూర్తియై ప్రత్యక్షమై బ్రహ్మవాదుల హృదయగ్రంథిని భేదనం చేసి, ఆత్మానుభవాన్ని ప్రసాదించిన కరుణామయుడీ మూర్తి.

ఉపాసకులను అనుగ్రహించి క్రమంగా జ్ఞానాన్ని ప్రసాదించడానికి పరబ్రహ్మ దక్షిణా మూర్తిగా ఆవిర్భవించాడు. వివిధ రూపాలుగా వివిధ సందర్భాలలో వివిధ తపస్సులకు సాక్షాత్కారమై బ్రహ్మ విద్యను ప్రసాదించిన స్వామి.



సనకసనందనాదులు ఒకసారి బ్రహ్మవిద్య ప్రాప్తికై, కైలాసానికి సదాశివుని కోసం వెళ్ళారు. ఆ సమయంలో స్వామి గౌరీ సమేతుడై దేవగణ మధ్యంలో నర్తనం చేస్తున్నాడు. ఈ

నృత్యగీత వినోదుడైన సంసారి తమకి బ్రహ్మవిద్యను ఎలా బోధిస్తాడని భావించి వెనుదిరిగారు సనకాదులు.

అలా వస్తుండగా ఆ కైలాసంలోనే ఒక మఱ్ఱిచెట్టు నీడన శివుడు యువరూపంలో కూర్చుని ఉండడాన్ని గమనించారు. ఏకాంత మనోహరమైన ఆ మూర్తిని చూడగానే ఈతని నుండి బ్రహ్మవిద్యను గ్రహించవచ్చు అని భావించి సమీపానికి వెళ్ళారు.

అది ఆశ్చర్యకర దృశ్యం.

అక్కడ - స్వామిచుట్టూ వృద్ధులైన శిష్యులు కూర్చుని ఉన్నారు. వారంతా బ్రహ్మవాదులు. మాట ద్వారా గ్రహించవలసినదంతా గ్రహించిన వారు, వాగతీతమైన పరతత్త్వానుసంధానం కోసం పరమేశ్వరుని ఆశ్రయించినవారు. వారి సందేహాలన్నింటిని తన మౌనంతోనే నివృత్తి చేశాడు స్వామి.

ఆ స్వామి అలా చూడడంతోనే సనకసనందనాదులకు కూడా వాంఛితార్థం నెరవేరింది.

సకల విద్యల గమ్యమైన ఈశ్వరుడే సాక్షాత్కరించాక ప్రవచనాలతో పనేముంది?



ఏమీ తెలియనితనంలో 'నిశ్శబ్దం' ఉంటుంది. అది స్తబ్దత. అంతా తెలిసిన తరువాత నిశ్శబ్దమే మిగులుతుంది. అది మౌనం. అది ప్రశాంతత. అది పరిపూర్ణమైన చైతన్యం. సచ్చిదానంద అనుభవం. ఈ రెండు నిశ్శబ్దాల మధ్య అన్వేషణే సాధన - తపస్సు - ఉపాసన. సాధన ఫలం జ్ఞానం. అది లభించాక అంతా ఒక్కటే. ఆ మహా మౌనస్థితే దక్షిణామూర్తి స్వరూపం.

**చిత్రం వటతరోర్మూలే వృద్ధాఃశిష్యాః గురుర్యువా।**
**గురోస్తుమౌనం వ్యాఖ్యానం శిష్యాస్తుచ్ఛిన్న సంశయాః॥**

"ఎంత ఆశ్చర్యం. వటవృక్షమూలంలో యువకుడైన గురువు. వృద్ధులైన శిష్యులు. గురువుగారి వ్యాఖ్యానం - మౌనం. దానితోనే శిష్యుల సంశయాలు ఛిన్నమయ్యాయి" అన్నారు ఆదిశంకరులు.

వటవృక్షం- విస్తరిల్లే లక్షణం కలిగిన విశ్వానికి సంకేతం. ఆ విశ్వానికి మూలమైన పరతత్త్వమే వటవృక్షమూలాన సాక్షాత్కరించిన లోక గురువు.

అంతేకాదు విస్తరిల్లే లక్షణం ఉన్న బుద్ధి చైతన్యమే (మేధ) వటవృక్షం. దానికి మూలమైన ఆత్మస్వరూపము దక్షిణామూర్తి.



స్వామి ఒక చేతిలో 'చిన్ముద్ర'ను ధరించాడు. ఇదే

జ్ఞానముద్ర, గురు ముద్ర. అంగుష్ఠతర్జనీ – (బొటన వ్రేలు, చూపుడు వ్రేలు కలిపిన వైనం). ఇది జీవ బ్రహ్మైక్యాన్ని తెలియజేస్తుంది. 'తత్వమసి' వంటి మహావాక్యాల వ్యాఖ్యానం ఇది.

**మరొక భావనలో –**

బ్రహ్మలక్షణం ఐదుగా చెప్పబడింది.

1. అస్తి (ఎల్లవేళలా ఉన్నది) 2. భాతి (అదే సర్వత్ర ప్రకాశిస్తుంది) 3. ప్రియం (అదే నిజమైన ఆనంద వస్తువు) 4. నామం 5. రూపం. ఈ నామ రూపాలు జగద్రూపం. మిగిలిన మూడు జగాధార, జగద్వ్యాపక తత్వాలు.

నామ రూపాలు ఉపశమనమైన మౌనమే జ్ఞానం. చిటికెనవ్రేలు నుండి బొటనవ్రేలు వరకు 'అస్తి' నుండి 'రూపం' వరకు ఐదు లక్షణాలకు సంకేతాలు. బొటన వ్రేలు, చూపుడువ్రేలు, ప్రత్యేకించి కలిపితే, మిగిలినవి చిటికెనవ్రేలు, అనామిక, నడిమివ్రేలు. అవే అస్తి, భాతి, ప్రియం. ఇవి ఎప్పుడూ మిగిలి వుండే పరతత్త్వం. ఉపసంహరించిన నామరూపాలకు సంకేతాలు – కలిపి ఉంచిన బొటనవ్రేలు, చూపుడువ్రేలు.

ఇంతతత్త్వం చిన్ముద్రలో వుంది. ఇది బ్రహ్మవిద్యకు (పరావిద్యకు) సంకేతం.



✦ మరియొక చేతిలో పుస్తకాన్ని ధరించాడు స్వామి. ఇది సమస్త లౌకిక విద్యలకు (అపరావిద్యలకు) సంకేతం. రెండు రకాల విద్యలకు దాత ఆ పరమాత్ముడే.

✦ మిగిలిన రెండు చేతుల్లో – ఒక చేత ఢమరుకాన్ని, మరొక చేత అగ్నినీ ధరించాడు. అవి శబ్దానికీ, కాంతికీ సంకేతాలు. మరికొన్ని మూర్తులలో వీణ, అక్షమాల ధరించి ఉంటాడు. వీణ – నాదవిద్యకీ, యోగ విద్యకీ సంకేతం. అక్షమాల అక్షరవిద్యకు సంకేతం. మరికొన్ని చోట్ల అమృతకలశం ధరించి ఉంటాడు. అది అమృత తత్త్వమైన పరబ్రహ్మకు, విద్యకు సంకేతం.

✦ స్వామి కాలిక్రింద అపస్మారుడనే రాక్షసుడు మర్దించబడి ఉంటాడు. అపస్మారుడంటే అపస్మృతి. దానిని మర్దించడమంటే, అజ్ఞానాన్ని నిర్మూలించడమే. బుద్ధిశక్తికి అవరోధమైన అపస్మృతిని (స్మృతి లోపాన్ని) నశింపజేస్తేనే మేధస్సు వికసిస్తుంది. ఇలా స్వామి రూపం సకల విద్యామయం. అందుకే దక్షిణామూర్తిని ధ్యానిస్తే చాలు సకల విద్యలు లభిస్తాయి. లౌకిక విద్యలైనా, బ్రహ్మవిద్యలైనా.

✦ దక్షిణాభిముఖంగా కూర్చున్న స్వామి దక్షిణామూర్తి. ఆ స్వామిని చూసేవాళ్ళు ఉత్తరాభిముఖులై ఉంటారు. ఉత్తరం జ్ఞానదిశ. ఆ దిశలో కూర్చున్న స్వామిని చూస్తూ ఉన్నవారికి



వెనుకభాగాన (పృష్ఠభాగాన) దక్షిణదిశ. అంటే యమ (మృత్యు) దిశ. అంటే ఎవరు శివునివైపు చూస్తారో, వారు యముని (మృత్యువుని) చూడరు. యముని చూపు మనపై పడకుండా స్వామి చూపు నిఘా వేస్తుంది. అజ్ఞానమే మృత్యువని ఉపనిషత్తు చెప్తుంది. ఆత్మ స్వరూపాన్ని ఎరుగకపోవడమే మృత్యువు –

'**ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి**'.

✦ యముని సైతం శాసించిన మృత్యుంజయుడే దక్షిణా మూర్తి.

✦ 'దక్షిణా' అంటే 'దాక్షిణ్యభావం'. ఏ దయవలన దుఃఖం పూర్తిగా నిర్మూలనమవుతుందో ఆ దయను దాక్షిణ్యం అంటారు. ఈ లోకంలో శాశ్వతంగా దుఃఖాన్ని నిర్మూలించగలిగేశక్తి (దాక్షిణ్యం) భగవంతునికి మాత్రమే ఉంది. ఆ దాక్షిణ్యభావం ప్రకటించిన రూపమే దక్షిణామూర్తి. అన్ని దుఃఖాలకి కారణం అజ్ఞానం. అజ్ఞానం పూర్తిగా తొలగితేనే శాశ్వత దుఃఖమోచనం. ఆ అజ్ఞానాన్ని (అవిద్యను) తొలగించే జ్ఞానస్వరూపుని దాక్షిణ్య విగ్రహమే దక్షిణామూర్తి. దక్షిణ అంటే నైపుణ్యం, మేధస్సు, సమర్థత – అని కూడా అర్థాలున్నాయి. వాటి స్వరూపమే దక్షిణామూర్తి.



✦ దక్షిణామూర్తి విగ్రహాన్ని పరిశీలిస్తే – కుడి చెవికి మకర కుండలం, ఎడమ చెవికి తాంటకం అలంకారాలుగా కనిపిస్తాయి. మకరకుండలం పురుషుల శ్రవణాలంకారం. తాటంకం స్త్రీల అలంకృతి. దక్షిణామూర్తిగా సాక్షాత్కరించినది శివశక్తుల సమైక్యరూపమేనని తెలియజేస్తాయి ఈ రెండు అలంకారాలు. సనకసనందనాదులకు ముందు రెండుగా కనబడిన శివశక్తులే, ఇప్పుడు ఏకాకృతిగా దర్శనం ఇచ్చాయి.

✦ అందుకే దక్షిణామూర్తి అయ్యరూపమేకాక అమ్మమూర్తికూడా. ఈ విషయమే లలితా సహస్రం– "..................**దక్షిణామూర్తి రూపిణీ సనకాది సమారాధ్యా శివజ్ఞాన ప్రదాయినీ**" – అని వివరిస్తోంది. వసిష్ఠుడు కూడా తపస్సుతో దక్షిణామూర్తిని ప్రత్యక్షం చేసుకొని, బ్రహ్మవిద్యను సంపాదించాడు. వసిష్ఠునకు దక్షిణామూర్తి సాక్షాత్కరించిన క్షేత్రమే శ్రీకాళహస్తి.

అందుకే ఇప్పటికీ ఆలయంలో ప్రవేశించగానే దక్షిణామూర్తి విగ్రహం కనబడు తుంది.

ఇది జ్ఞాన ప్రధాన క్షేత్రం. ఇక్కడి శక్తిపేరు కూడా జ్ఞానప్రసూనాంబ కావడం గమనార్హం.

'**రుద్ర! యత్తే దక్షిణం ముఖం తేన మాం పాహి నిత్యమ్**'. 'ఓ రుద్రా! నీ దక్షిణముఖంతో నిత్యం మమ్ము



రక్షించు' అని శ్వేతాశ్వతరో పనిషత్తు దక్షిణామూర్తిని ప్రార్థించింది.

పరమజ్ఞానమూర్తియైన ఈ ఆది గురువును స్తుతిస్తూ ఆదిశంకరులు రచించిన దక్షిణామూర్తి స్తోత్రము బహుళ ప్రసిద్ధి చెందింది.

''**విశ్వందర్పణ దృశ్యమాన నగరీతుల్యం**''....అంటూ ప్రారంభమై '**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే**' అనే మకుటంతో సాగే ఆ స్తుతిలో అద్వైత వేదాంతమంతా సుప్రతిష్ఠిత మయ్యింది.

**"గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్।**

**నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః"॥**

దక్షిణామూర్తి సకల జగద్గురుమూర్తి కనుక – స్వామి ఆరాధన సకల విద్యలను ప్రసాదిస్తుంది.

ఐహికంగా బుద్ధిశక్తిని వృద్ధిచేసి, విద్యలను అనుగ్రహించే ఈ స్వామి, పారమార్థికంగా తత్వజ్ఞానాన్ని ప్రసాదించే దైవం.

ఈ స్వామిని ధ్యానిస్తే భౌతికంగా – బుద్ధిశక్తి, మేధస్సు పెరుగుతుంది. అన్ని విద్యలు సక్రమంగా ఒంటబడతాయి. సక్రమంగా అర్థమై, అర్థవంతంగా వినియోగింపబడతాయి. కనుక విద్యార్థులు నిత్యం పారాయణ చేయదగినది.



వాక్కు సమర్థత, వ్యాఖ్యాన కౌశలం కూడా లభింపజేయడంతో పాటు వేదాంత జ్ఞానం కలిగించే ఈ స్తోత్రాన్ని ప్రతివ్యక్తి పఠించాలి.

'**శివాయగురవేనమః**' అని జపించి ఈ స్తోత్రాన్ని పారాయణ చేసినవారు లౌకిక – పారమార్థిక జ్ఞానాలను సాధించగలరనడంలో సందేహం లేదు.

దక్షిణామూర్తిని ఈ స్తోత్రాలతో ఆరాధించి విద్యాబుద్ధులను, వేదాంత జ్ఞానాన్ని అందుకోగలరని ఆకాంక్షిస్తూ, శివాశీస్సులతో....

**– సామవేదం షణ్ముఖశర్మ**



# శ్రీదక్షిణామూర్తి స్తోత్రము

## శ్రీ శంకరభగవత్పాద విరచితమ్

**మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్త్వం యువానం**
**వర్షిష్ఠాంతే వసదృషిగణైరావృతం బ్రహ్మనిష్ఠైః,**
**ఆచార్యేన్ద్రం కరకలిత చిన్ముద్రమానందమూర్తిం**
**స్వాత్మారామం ముదితవదనం దక్షిణామూర్తి మీడే. 1**

దక్షిణామూర్తి నిత్యయువకుడు. ఆయనవద్దకు శిష్యులుగా వచ్చిన వృద్ధులైన ఋషులందరు ఆయనచుట్టూ చేరియున్నారు. బ్రహ్మతత్త్వోపదేశం పొందాలనే ఉత్కంఠతో ఉన్నారు. దక్షిణామూర్తి చేత చిన్ముద్ర వహించి, వికసిత వదనారవిందుడై కూర్చొని ఉన్నాడు. ఒక్కమాటైనా మాటాడలేదు. మౌనంగా కూర్చున్నాడు. ఆ మౌనమే మహావ్యాఖ్యానం. (బ్రహ్మతత్త్వం ఇదే అని సూచన). ఈ విధంగా ఆయన మౌనవ్యాఖ్య తోనే బ్రహ్మతత్త్వం బోధించాడు. శిష్యులకు అర్థమైపోయింది. అలాంటి ఆనందమూర్తి యైన, ఆనంద స్వరూపుడైన, ఆచార్యశ్రేష్ఠుడైన దక్షిణామూర్తికి ఇవే నా ప్రణతులు.



**విశ్వం దర్పణదృశ్యమాననగరీతుల్యం నిజాన్తర్గతం**
**పశ్యన్నాత్మని మాయయా బహిరివోద్భూతం యథా నిద్రయా,**
**యస్సాక్షాత్కురుతే ప్రబోధసమయే స్వాత్మనమేవాద్వయం**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 2**

జీవుడు శరీరాదులచేత బద్ధుడై బయట ఏదో ప్రపంచం ఉన్నట్లు చూస్తున్నాడు. నిజానికి అది బయటలేదు. తనలోనే ఉంది. ఒక పురుషుడు తన మనస్సుచేత కల్పింపబడి, తనలోనే ఉన్న స్వాప్నప్రపంచాన్ని తనలో కాకుండా బయట ఉన్నట్లు చూస్తున్నాడు. అలా చూడడానికి కారణం నిద్ర. అలాగే, ఈ జీవుడు కూడ, అద్దంలో ప్రతిబింబించి దూరంగా ఉన్నట్టు కనబడుతున్న పట్టణాన్ని చూచినట్లు, తనకు సంబంధించిన మాయ ప్రభావంచేత ప్రపంచాన్ని బయట చూస్తున్నాడు. అయితే గురూపదేశంచేత జ్ఞానం కలిగిన తరువాత రెండవ వస్తువంటూ లేని, బ్రహ్మాభిన్నమైన స్వస్వరూపాన్నే సాక్షాత్కరించుకొంటాడు. అలాంటి జీవాత్మాభిన్న పరమాత్మయైన, గురుమూర్తి యైన దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.



**బీజస్యాన్తరివాంకురో జగదిదం ప్రాఙ్నిర్వికల్పం పునః**
**మాయాకల్పిత దేశకాలకలనా వైచిత్ర్యచిత్రీకృతం,**
**మాయావీవ విజృమ్భయత్యపి మహాయోగీవ యః స్వేచ్ఛయా**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 3**

ప్రలయకాలంలో కనబడకుండా పోయిన జగత్తు నామరూపాదిభేదాలు కాని, జాతి-గుణ-క్రియాదులుగాని లేకుండా, బీజంలో అంకురం కనబడకుండా అణిగి ఉన్నట్లు, సద్రూపంలో, బ్రహ్మరూపంలో, అణిగి ఉంటుంది. అలాంటి జగత్తును ఐంద్రజాలికుడు ఇంద్రజాలాన్ని, మహాయోగి తాను ఏదికావాలనుకుంటే దానిని సృష్టించి నట్లుగా, పరబ్రహ్మయైన ఏ దక్షిణామూర్తి తన ఇచ్ఛప్రకారం మాయాశక్తిచేత దేశాలు, కాలమూ కల్పించి మళ్లీ విజృంభింపచేస్తూ ఉంటాడో గురుమూర్తియైన ఆ దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.

**యస్యైవ స్ఫురణం సదాత్మకమసత్కల్పార్థగం భాసతే**
**సాక్షాత్తత్త్వమసీతి వేదవచసా యో బోధయత్యాశ్రితాన్,**
**యత్సాక్షాత్కరణాద్భవేన్న పునరావృత్తిర్భవామ్భోనిధౌ**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 4**



'సత్' 'సత్' (అనగా 'ఉన్నది' 'ఉన్నది') అను ఆకారంలో ఉన్న ఎవని ప్రకాశనము అసత్తుల వంటి (అనగా లేని వస్తువుల వంటి) వస్తువులతో సంబంధించి ఉంటుందో, ఎవడు ఆశ్రయించిన వారికి "నువ్వు ఆ బ్రహ్మవే" అని వేదవాక్కుతో బోధిస్తూంటాడో, ఎవనిని ఒక్కమారు సాక్షాత్కరించుకొంటే మళ్లీ సంసార సముద్రంలో పడడం అనేది ఉండదో అట్టి శ్రీగురుమూర్తియైన శ్రీదక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.

**నానాచ్ఛిద్రఘటోదరస్థిత మహాదీప ప్రభాభాస్వరం**
**జ్ఞానం యస్య తు చక్షురాదికరణద్వారా బహిస్స్పందతే,**
**జానామీతి తమేవ భాన్తమనుభాత్యేత త్సమస్తం జగత్**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 5**

ఆత్మ జ్ఞానస్వరూపం. చాలా రంధ్రాలున్న ఒక కుండని గొప్ప దీపంపైన బోర్లించినప్పుడు ఆ దీపం కాంతి కుండలోని రంధ్రాల నుండి పైకి వస్తుంది. అలాగే నేత్రం మొదలైన ఇంద్రియాల ద్వారా బైటకు వస్తున్నది ఆత్మజ్ఞానమే. వెలుతురు ఉంటేనే వస్తువు కనబడుతుంది. అది లేకపోతే వస్తువు కనబడదు. అప్పుడు ఆ వస్తువు లేనట్లే. అదేవిధంగా "నేను దీనిని



తెలుసుకొంటున్నాను, దానిని తెలుసుకొంటున్నాను" అని అంటూ తెలుసుకొనే ఆత్మ అనేది ఉంటేనే ఈ జగత్తు భాసిస్తుంది. ఉన్నట్లు కనబడుతుంది. ఈ విధంగా జగత్తు భాసించడానికి హేతువైనది ఏది ఉందో ఆ ఆత్మయే శ్రీగురుమూర్తియైన శ్రీ దక్షిణామూర్తి. ఆ దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.

**దేహం ప్రాణమపీన్ద్రియాణ్యపి చలాం బుద్ధిం చ శూన్యం విదుః**
**స్త్రీ బాలాన్ధ జడోపమాస్త్వహమితి భ్రాన్తా భృశం వాదినః,**
**మాయాశక్తి విలాసకల్పిత మహావ్యామోహ సంహారిణే**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 6**

మనం అందరమూ నేను, నేను అంటుంటాం. ఆ నేను అంటే ఎవరు అనే విషయంలో చాలామంది స్త్రీలవలె, బాలాదులవలె, అంధులవలె, మూఢులవలె భ్రాంతి చెందినవారై అనేక విధాలుగా వాదిస్తున్నారు. 'నేను' అంటే దేహమే అని చార్వాకులు, ప్రాణాలని కొందరు, ఇంద్రియాలని కొందరు, క్షణికాలైన విజ్ఞానాల ప్రవాహమే అని కొందరు బౌద్ధులు, శూన్యం అని మరికొందరు బౌద్ధులూ అంటున్నారు. మాయాశక్తి వల్ల కలిగిన ఇలాంటి వ్యామోహాలన్నీ ఎవనిని ఆశ్రయిస్తే తొలగిపోతాయో అలాంటి గురుమూర్తియైన దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.



**రాహుగ్రస్త దివాకరేన్దు సదృశో మాయా సమాచ్ఛాదనాత్**
**సన్మాత్రః కరణోప సంహరణతో యో భూత్సుషుప్తః పుమాన్,**
**ప్రాగస్వాప్సమితి ప్రబోధసమయే యః ప్రత్యభిజ్ఞాయతే**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 7**

నిద్రించిన జీవుడు వెంటనే గాఢనిద్రలోనికి వెళ్లవచ్చు. లేదా కొంతసేపు స్వప్నాలు చూచి వెళ్లవచ్చు. అది సుషుప్తి. సుషుప్తిలో ఉన్నప్పుడు ఇంద్రియాలేవీ పని చేయకుండా అణిగి ఉంటాయి. అప్పుడు ఇంక ఉన్నది కేవలమైన ఆత్మస్వరూపం. సత్. అది అలాగే ఉంటుంది. అలాగే ఉన్నా దాని ఆనంద ప్రకాశాదులు ఏమీ కనబడవు. అందుకు కారణం ఆ 'సత్'ను మాయ కప్పి ఉంటుంది. అందుచేత అప్పుడా 'సత్' రాహువు కప్పిన సూర్యునివలె, చంద్రునివలె, ఉంటుంది. రాహువు వెనుక ఉన్న సూర్యుడు, చంద్రుడు ప్రకాశించక పోయినా ఆ సూర్యచంద్రులు లేరనడానికి ఎలా వీలు లేదో అదే విధంగా సుషుప్తి సమయంలో 'సత్' ప్రకాశించక పోయినా లేదనడానికి వీలులేదు. అది స్థిరంగా ఉండనే



ఉంటుంది. అందుచేతనే మెలకువ వచ్చిన పురుషుడు నేనింతవరకు గాఢంగా నిద్రపోయాను అని గుర్తిస్తున్నాడు. నిద్రా సమయంలో సత్ లేకుండా పోతే ఇలా గుర్తించడం కుదరదు. ఆ విధంగా సుషుప్తిలో కూడా అవిచ్ఛిన్నంగా 'సత్' రూపంలో భాసిస్తున్న జీవాత్మకు పరమాత్మయైన దక్షిణామూర్తికీ భేదంలేదు. అలాంటి శ్రీగురుమూర్తియైన దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.

**బాల్యాదిష్వపి జాగ్రదాదిషు తథా సర్వాస్వవస్థాస్వపి**
**వ్యావృత్తాస్వనువర్తమాన మహమిత్యంతస్స్ఫురన్తం సదా,**
**స్వాత్మానం ప్రకటీకరోతి భజతాం యో భద్రయా ముద్రయా**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే.** **8**

ఒకదారానికి అనేక విధాలైన పుష్పాలు గుచ్చి మాల సిద్ధం చేస్తాం. ఆ పుష్పాలు మారుతున్నా దారం మాత్రం అన్ని పుష్పాలలోకీ అనుస్యూతంగా వెడుతూనే ఉంటుంది. అదేవిధంగా జీవునికి నివాసమైన శరీరంలోను అంతఃకరణాదులలోను ఒకదాని తరువాత ఒకటిగా శైశవం, కౌమారం, యౌవనం, మధ్య వయస్సు, వార్ధక్యం మొదలైన అవస్థలూ, జాగ్రత్తు, స్వప్నం, సుషుప్తి, మూర్ఛ, జన్మ, జర, మరణం మొదలైన అవస్థలు, చూడడం, వినడం మొదలైన అవాంతరమైన అవస్థలు మారి మారి కలుగుతూనే ఉంటాయి. అయినా ఇలాంటి అన్ని అవస్థలలోను ఆత్మ అనేది మాత్రం ఏ మార్పులేకుండా అనుస్యూతంగా, అవిచ్ఛిన్నంగా భాసిస్తూనే ఉంటుంది. శ్రీదక్షిణామూర్తి చిన్ముద్రతో (దీనికే జ్ఞానముద్ర, తర్కముద్రా అని కూడా పేర్లున్నాయి) ఈ ఆత్మ బ్రహ్మాభిన్నమైనది అను సత్యాన్ని తనను ఆశ్రయించిన భక్తులకు బోధిస్తుంటాడు. అటువంటి గురుమూర్తి అయిన దక్షిణామూర్తికి యీ నమస్కారం.



**విశ్వం పశ్యతి కార్యకారణతయా స్వస్వామి సంబన్ధతః**
**శిష్యాచార్యతయా తథైవ పితృపుత్రాద్యాత్మనా భేదతః**
**స్వప్నే జాగ్రతి వా య ఏష పురుషో మాయాపరిభ్రామితః**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే.** **9**

వాస్తవంలో బ్రహ్మతప్ప మరొకటి ఏదీ లేదు. అయినా కూడ అనాదియైన మాయకు వశుడై జీవుడు ప్రపంచాన్ని వివిధ రూపాలలో చూస్తున్నాడు. ప్రపంచం అంటే ఏమిటి? నామ రూపాలు (పేర్లూ, రూపాలూ), వాటి పరస్పర సంబంధ మూను. ఏ పరమేశ్వరుడు మాయచేత కలిగిన భ్రాంతివలన కార్యము – కారణమూ, సొత్తు– సొత్తు కలవాడూ, శిష్యుడు –గురువూ, తండ్రి – కుమారుడూ ఇత్యాది సంబంధాలతో, ఈ ప్రపంచాన్నంతటినీ జాగ్రత్స్వప్నావస్థలలో ఉండి వేరు వేరు రూపాలలో చూస్తున్నాడో అలాంటి శ్రీగురు



మూర్తి అయిన శ్రీ దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.

**భూరమ్భాంస్యనిలోనలోమ్బర మహర్నాథో హిమాంశుః పుమాన్**
**ఇత్యాభాతి చరాచరాత్మక మిదం యస్యైవ మూర్త్యష్టకమ్,**
**నాన్యత్కించన విద్యతే విమృశతాం యస్మాత్పరస్మా ద్విభోః**
**తస్మై శ్రీగురుమూర్తయే నమ ఇదం శ్రీదక్షిణామూర్తయే. 10**

భూమి, జలం, వాయువు, అగ్ని, ఆకాశం, సూర్యుడు, చంద్రుడు, జీవులు అనే స్థావరములూ, జంగమములూ అయిన ఈ కనబడుతున్న ఎనిమిదీ కూడా ఆ దక్షిణామూర్తికి సంబంధించిన ఎనిమిది మూర్తులే. ఆలోచించి చూచేవారికి సర్వ సమర్థుడు, పరమాత్మా అయిన ఈ దక్షిణామూర్తికంటె భిన్నంగా మరొక వస్తువేదీ కనబడదు. అలాంటి శ్రీగురుమూర్తియైన దక్షిణామూర్తికి ఇదే నా నమస్కారం.

**సర్వాత్మత్వమితి స్ఫుటీకృతమిదం యస్మాదముష్మింస్తవే**
**తేనాస్య శ్రవణాత్తదర్థ మననాద్ధ్యానాచ్చ సంకీర్తనాత్,**
**సర్వాత్మత్వ మహావిభూతి సహితం స్యాదీశ్వరత్వంస్వతః**
**సిధ్యేత్తత్పునరష్టధా పరిణతం చైశ్వర్య మవ్యాహతమ్. 11**



"ఇదం సర్వం యదయమాత్మా" ఈ కనబడేదంతా ఆత్మస్వరూపమే - అని శ్రుతులలో చెప్పబడిన సర్వాత్మత్వం ఈ స్తోత్రంలో చెప్పబడింది. అందుచేత దీనిని విన్నా, దీని అర్థం మననం చేసికొన్నా, దీనిని ధ్యానించినా, దీనిని ఇతరులకు బోధించినా సర్వాత్మత్వం అనే మహావిభూతితోపాటు (అనగా కనబడేదంతా ఆత్మయే అనే నిశ్చితమైన భావమే గొప్ప ఐశ్వర్యం. దీనిని మించిన ఐశ్వర్యం మరొకటి లేదు. అణిమాద్యైశ్వర్యాలు దీనిముందు క్షుద్రమైనవే. అలాంటి సర్వాత్మత్వరూపై శ్వర్యంతో పాటు) ఈశ్వరత్వం (అనగా సత్యజ్ఞానానందరూప పరమేశ్వ రత్వం) లభిస్తుంది. ఇంక అణిమ (చిన్న అణువుగా మారిపోవడం), మహిమ (చాలా పెద్దవస్తువుగ మారిపోవడం), గరిమ (పర్వతం అంత బరువుగా ఉండడం), లఘిమ (దూదిపింజ కంటె కూడా తేలిక అయిపోవడం), ప్రాప్తి (సుదూర దేశాలలో ఉన్నదానిని పొందగలగడం), ప్రాకామ్యం (అనుకొన్నదల్లా నెరవేరడం), ఈశత్వం (అందరినీ, అన్నింటినీ తన వశంలో ఉంచుకునే శక్తి) అనే ఎనిమిది ఐశ్వర్యాలు అప్రయత్నంగా వాటంతట అవే లభిస్తాయి.



**వటవిటపి సమీపే భూమిభాగే నిషణ్ణం**
**సకలముని జనానాం జ్ఞానదాతారమారాత్,**
**త్రిభువన గురుమీశం దక్షిణామూర్తిదైవం**
**జనన మరణ దుఃఖ చ్ఛేదదక్షం నమామి. 12**

మూడులోకాలకూ గురువైన దక్షిణామూర్తి వటవృక్షం క్రింద కూర్చొని ఉండి దగ్గరనే ఉన్న మునులందరికీ జ్ఞానం ఉపదేశిస్తుంటాడు. ఆ విధంగా జనన మరణాలవల్ల కలిగే దుఃఖాన్ని శమింపచేయడంలో సమర్థుడు. అట్టి జగద్గురువునకు నమస్కరించు చున్నాను.

**చిత్రం వటతరోర్మూలే వృద్ధాః శిష్యా గురు ర్యువా,**
**గురోస్తు మౌనం వ్యాఖ్యానం శిష్యాస్తు ఛ్ఛిన్నసంశయాః. 13**

అక్కడ, ఆ వటవృక్షం క్రింద, ఒక ఆశ్చర్యకరమైన దృశ్యం కనబడుతోంది. గురువు యువకుడు, శిష్యులు వయోవృద్ధులు. గురువుమౌనంగా కూర్చొని ఉంటాడు. ఆ మౌనమే వ్యాఖ్యానం, పాఠం చెప్పడం. ఆ మౌనరూప వ్యాఖ్యానంతోనే శిష్యుల సంశయాలన్నీ పటాపంచలై పోతుంటాయి!

**ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైక మూర్తయే,**
**నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః. 14**

ఓంకార వాచ్యుడైన పరమాత్మకు శుద్ధమైన జ్ఞానమే స్వరూపం. అలాంటి పరమాత్మకు నమస్కారం. నిర్మలుడు, శాంతుడు, పరమాత్మ స్వరూపుడు అయిన దక్షిణామూర్తికి నమస్కారం.



**అంగుష్ఠతర్జనీయోగముద్రావ్యాజేన దేహినామ్,**
**శ్రుత్యర్థం బ్రహ్మజీవైక్యం దర్శయన్నోవతాత్ శివః. 15**

బొటనవ్రేలు, చూపుడువ్రేలు కలవడంచేత ఏర్పడిన ముద్ర అనే వ్యాజంచేత, శ్రుతి ప్రతిపాదితమైన జీవ బ్రహ్మల ఏకత్వాన్ని మానవులకు బోధిస్తున్న శివుని మరొక రూపమైన, దక్షిణామూర్తి మనలను రక్షించుగాక.

**సమాప్తం**

**యత్కృపాలేశ సంసర్గా ద్వ్యాఖ్యేయం రచితా మయా,**
**తస్యైవ జానకీజానేః పదయోరియమర్ప్యతే.**
**ఈశ్వరానుగ్రహః పిత్రోస్తపశ్చాచార్యసత్కృపా,**
**కర్తాస్మద్గ్రన్థజాతస్య కరణం కేవలం వయమ్.**

**శ్రీః శ్రీః శ్రీః**

**-ఆచార్య పుల్లెల రామచంద్రుడు**

